సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 13 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


# వివేకా కేసులో సునీత రాజీలేని పోరాటం

## -మాజీ ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి)



**వేంపల్లి మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో వైఎస్ సునీత రాజీలేని పోరాటం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. వివేక హత్య కేసులో పురోగతి లభిస్తుందని చెప్పారు. కడప సబ్ జైలులో దేవిరెడ్డి చైతన్యరెడ్డి వివేక హత్య కేసులో అప్రూవల్‌గా ఉన్న దస్తగిరిని కలిశారని చెప్పారు. అందుకు తానే సాక్ష్యం అన్నారు. వివేకా కేసు నిందితులకు బెయిల్ రద్దు అవుతుందని అనుకుంటున్నానని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో అధికారులను తప్పుదోవ పట్టించి బెయిల్ పొందిన వివేకా హత్య కేసు నిందితులకు చెందిన బెయిల్ ను రద్దు చేయాలని సుప్రీంకోర్టులో సునీతమ్మ పిటిషన్ కూడ వేసినట్లు చెప్పారు. రెండు రోజుల క్రితం దస్తగిరిని సాక్షిగా తీసుకోవడం తప్పని ఎంపీ అవినాష్ రెడ్డి పిటిషన్ వేశాడని చెప్పారు. దీనిపై దస్తగిరికి, సిబిఐ వారికి నోటీసులు వచ్చినట్లు తెలిసిందన్నారు. వివేక కుమార్తె సునీత ఈ కేసుకు సంబంధించి రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. సునీత ఈ కేసులో విజయం సాధిస్తుందని బీటెక్ రవి ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆదిపత్యపోరును పక్కనపెట్టి...

# అభివృద్ధికి బాటలు వేయండి

- ఎమ్మెల్యే షాజహాన్ బాషా,శ్రీరామ్ చినబాబులకు అధిష్టానం దిశానిర్దేశం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆదిపత్యపోరును పక్కనపెట్టి,అభివృద్ధికి బాటలు వేయాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా,శ్రీరామ్ చినబాబులకు పార్టీ అధిష్టానం దిశానిర్దేశం చేసింది.గత వారం రోజులుగా మదనపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై పార్టీ అధిష్టానం సీరియస్ అయింది.ఎమ్మెల్యే వర్గం,శ్రీరామ్ చినబాబు వర్గం సామాజిక మాధ్యమాల్లో ఒకరిపై ఒకరి ఆరోపణలు తారాస్థాయికి చేరాయి.ఈ నేపథ్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ జోనల్ కో-ఆర్డినేటర్ దీపక్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు గాజుల శివరాం ప్రతాప్, సీనియర్ నాయకుడు పచ్చిపాల రామకృష్ణ ఆచారి సమక్షంలో మదనపల్లి శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వారి మధ్య అభిప్రాయ మిగతా 2లో




# వైసీపీకి అనుకూలంగా ఉండే టీడీపీ ఇన్చార్జ్ కావాలి



## రాజంపేటలో కోవర్టుల సరికొత్త రాజ'కీ'యం

- -టిడిపిని కనుమరుగు చేయడమే లక్ష్యమా?
- -వలస నాయకులతో ఒరిగేదేముందంటున్న తెలుగు తమ్ముళ్లు,,,
- -గతంలోనూ ఇలా చేసే ఓటమి అంటూ ఆగ్రహం,,,

పార్లమెంటు నియోజకవర్గ కేంద్రమైన రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో కోవర్టు రాజకీయాలు మళ్లీ జోరుఅందుకున్నాయి. గతంలో ఎన్నికలకు ముందు రాజంపేటలో బహుముఖ నాయకత్వాన్ని ముందుకు తీసుకువచ్చి ఎలా అయితే టిడిపి ఓటమికి దోహద పడ్డారో మళ్ళీ టిడిపి అధికారంలోకి వచ్చిన టిడిపి నాయకుల చేతిలో అధికారం లేకుండా వైసిపి నాయకులకు అనుకూలం ఉండే నాయకులకు పెత్తనం వచ్చేలా చాపకింద నీరులా ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి అని రాజంపేట తెలుగు తమ్ములు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ఎన్నికల ముందు నలుగురిని ప్రోత్సహించి, ఎన్నికల సమయానికి ఐదవ కృష్ణుని రంగంలోకి దింపి టిడిపి లో సమన్వయం లేకుండా చేసి వైసిపికి పరోక్షంగా విజయం కట్టబెట్టిన కోవర్టులు టిడిపి అధికారంలోకి రావడం ,వైసిపి ప్రతిపక్షంలో వెళ్ళడంతో రాజంపేట అసెంబ్లీలో కరడు గట్టిన టిడిపి నాయకునికి,అధిష్టానం ఆదేశాలు తూచా తప్పకుండా అమలుచేసే వారికి కాకుండా వైసిపి కి అనుకూలంగా, లోపాయికారీ అక్కడి నాయకులకు సహకరించే వ్యక్తులకు పెత్తనంఇచ్చేలా ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేరుగా చెప్పాలంటే టిడిపికి ఇంచార్జ్ కావాలి అయితే వైసిపి చెప్పినట్లు నడుచుకోవాలి. కండువా పసుపు ది కప్పుకోవాలి, లోపల మాత్రం బులుగు రంగును పులుపుకోవాలి, స్పష్టంగా చెప్పాలంటే పగలు మిగతా 2లో



స్మశానాన్ని చదును చేస్తున్న జేసీబీ

# గ్రామస్తులే గెలిచారు

- కబ్జాదారులైన కళాశాల యాజమాన్యానికి కలెక్టర్ కోటింగ్
- మీరు సీఎం సీట్లో కూర్చున్నా చెరువును కబ్జా చేయలేరని స్పష్టీకరణ
- మరోసారి అతి చేస్తే కాలేజి రోడ్డు మూసేస్తామని హెచ్చరిక
- బోయినపల్లి వాసులకు తప్పిన కాటి కష్టాలు
- గ్రామంలో ఉప్పొంగుతున్న ఉత్సాహం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ఎట్టకేలకు బోయినపల్లె గ్రామస్తులు అక్కడున్న డీమ్డ్ యూనివర్సిటీ యాజమాన్యంపై ఆధిపత్యం సాధించారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టిన చందాన ఆఊరి పేరు చెప్పుకుంటూ కళాశాల నడుపుకొంటున్న యాజమాన్యం ఆ గ్రామస్తులకే ఎసరుపెట్టింది. వాళ్ల స్మశానం ఆక్రమించింది. చెరువులో స్మశానానికి వెళ్లే దారిలో అక్రమంగా నాలుగు వరుసల సిమెంట్ రోడ్డును కాలేజీదాకా వేసుకుంది (ప్రభుత్వ నిధులతోనా, ప్రైవేటు సొమ్ముతోనా అనేది తేలాల్సి ఉంది). కొంతకాలం పోయాక మా రోడ్డులో శవాలను తీసుకెళ్లడానికి వీల్లేదని అభ్యంతరం చెప్పింది. ఏకు మేకై కూర్చుందని గ్రహించిన గ్రామస్తులు అడపాదడపా పోరాడుతూనే వచ్చారు. ఎంతమంది అధికారులను ఎన్నిసార్లు కలిసినా ఏమాత్రం ప్రయోజనం లేకపోయింది. అయితే నాలుగు నెలలుగా తాళ్లపాక చెరువు పరిరక్షణ కోసం జర్నలిస్టులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘాలతోపాటు పలువురు నాయకులు కూడా తమ గళం బలంగా వినిపించారు. ఫలితంగా కళాశాల ఉనికే ప్రశ్నార్థకమైంది. ఈ పరిస్థితి ఊరోళ్లకు బాగా ఉపకరించింది. సమయం మిగతా 2లో

# జిల్లాలో 1,76,393 లక్షల ఎకరాల్లో సాగు

- -ఆలస్యమైన పంట నూర్పిల్లు
- -పంటసాగులో మండలం రెండవ స్థానం
- -నూర్పిడి యంత్రాలకు డిమాండ్

**రాజుపాళెం,మేజర్ న్యూస్:** గతఏడాది రబీలో విస్తారంగా శనగపంట సాగుయింది అనుకున్న సమయానికి వర్షాలుకురిశాయి ఈ ప్రాంతంలో పంట సాగు అయిన తర్వాత అధిక వర్షాలు కురవడంతో రైతులు ఆందోళన చెందారు. ఈ ఏడుఒక్కసారిగా పంట కోత దశకు రావడంతో పంటనూర్పిల్లు ఆలస్యం అయ్యాయి కూలీల కొరత కారణంగా రైతులు శనగ పంట నూర్పిల్లు పంటను కోతకోయకుండా చాలాచోట్ల నేరుగా యంత్రాలతోనే పంటనూర్పిల్లు చేయాల్సి వచ్చింది పంటనుర్పిడి చేసేయంత్రాలకు డిమాండ్ పెరిగిపోయింది.వంట నూర్పిల్లు చేసిన పొట్టును పాడి పశువులకు మేతగా ఉపయోగిస్తారు అయితే చాలాచోట్లనేరుగా పంటను యంత్రాలతోనూర్పిలు చేయడంతో శనగపొట్టును పొలాల్లోనే వదిలేయాల్సి వచ్చింది.వైయస్సార్ కడప జిల్లాలో శనగ పంట సాగు లో పెద్దమడియం మండలంలో34,343 వేల ఎకరాల్లోశనగ పంట సాగు చేసి ప్రథమ స్థానంలో నిలిచింది.రాజుపాళెం మండలంలో 21,525 వేల ఎకరాల్లో పంటసాగైరెండవ స్థానంలో ఉంది ఈ రెండు మండలాల్లో ప్రతి ఏటా రబీలో రైతులు ఎక్కువగా శనగ పంటను సాగుచేస్తారు. వ్యవసాయ అధికారుల గణాంకాల మేరకు జిల్లాలో 1,76,393 లక్షల ఎకరాల్లో శనగ పంట సాగు చేశారు ఇంకా కొద్ది మేర అక్కడక్కడ పంట నమోదు చేయాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా31 మండలాల్లో శనగ పంట సాగు చేశారు. పంట దిగుబడులు రాకమునుపు క్వింటాల్ శనగలు రూ6,400 వేలు ఉండగా పంట చేతికి వచ్చాక రూ 5,200 వేలుధర పలుకుతోంది మిగతా 2లో



## వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### -ఎఎస్ఐ సుబ్బరాయుడు




**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు ఎస్.ఐ. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కడప – రేణిగుంట జాతీయ రహదారిపై ప్రయాణించే వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని ఎఎస్ఐ సుబ్బరాయుడు మరియు సిబ్బంది బుధవారం అవగాహన కల్పించారు. రోడ్డు పై వెళ్లే వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ వాడాలి, అలాగే వాహనానికి సంబంధించిన పత్రాలు వారితో పాటుగా ఉండాలి, అలాగే మందు తాగి వాహనాలు నడపరాడని సూచనలు జారీ చేశారు. అలా చేయడం వల్ల మీతోపాటు మీ పక్కన వారికి సమస్యలు తేవడం జరుగుతుంది అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ నిబంధనలు భారీ జరిమానులు విధించే అవకాశం ఉందని వాటికి దూరం గా ఉండాలంటే తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్, కానిస్టేబుల్ దర్బార్ భాష లు పాల్గొన్నారు.

## విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

### - 9 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక




**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు బుధవారం బెంగుళూరుకు చెందిన గ్రోషార్ప్ కంపెనీతో క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.మొదటి హెచ్ఆర్ మహేష్,మేనేజర్ హరిచరణ్ కళాశాల కు విచ్చేసి విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపికయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు.అనంతరం విద్యార్థులకు ఆప్టిట్యూడ్ రౌండ్ నిర్వహించి 34 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని,గ్రూప్ డిస్కషన్ నిర్వహించి 26 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని,చివరిగా టెక్నికల్ రౌండ్ నిర్వహించి 9 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రోషార్ప్ మేనేజర్ హరిచరణ్,హెచ్ఆర్ మహేష్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## టంగుటూరి సత్యనారాయణ, కవితకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక ఆర్ఎస్ రోడ్ లో నివాసం ఉంటున్న టంగుటూరి సత్యనారాయణ సతీమణి కవిత పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ కమిటీ సభ్యులు అక్కడికి వచ్చేసిన వారందరూ శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి పెళ్లిరోజులు ఎన్నో జరుపుకోవాలని అందరూ ఆశీర్వదించడం జరిగినది మన వాసవి క్లబ్ కు విరాళంగా ఇచ్చారు వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఆ వాసవి మాత ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగిందని వాసవి క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ వనితా క్లబ్ అధ్యక్షురాలు లీలా తెలిపారు.

## టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నరేష్ కుమార్



రాజంపేట, మేజర్ న్యూస్‌బీ అనంతపురం రీజన్ సంబంధించి టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా రాజంపేటకు చెందిన బి నరేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు మినిస్ట్రీ ఆఫ్ టెలి కమ్యూనికేషన్ నుండి ఆదేశాలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సిఫారసు చేసిన ఎంపీ మిథున్ రెడ్డికి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో వారు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పనిచేసి మంచి పేరు తీసుకువస్తానని ఆయన తెలియజేశారు.

## అభివృద్ధికి బాటలు వేయండి

**(మొదటి పేజీ తరువాయి)**భేదాలు లేకుండా ఇరువురు కలసిమెలిసి మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పెద్దలు సూచించారు.అదేవిధంగా నియోజకవర్గ పాలనా వ్యవహారంలో ,ఇతర రోజువారి పరిపాలనా కార్యక్రమాలలో ఎలాంటి జోక్యం చేసుకోరాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారికి సూచించారు.అలాగే తెలుగు యువత కార్యక్రమాలలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా జోక్యం చేసుకోకుండా,ఒకరికొకరు పరస్పర సహకారంతో ముందుకెళ్ళాలని,మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పార్టీపెద్దలు కోరారు.ఈ సమావేశంతో ఇరువర్గాల మధ్య వివాదం ముదరకుండా సద్దుమణిగనట్లయిందని పార్టీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జిల్లాలో 1,76,393 లక్షల ఎకరాల్లో సాగు

**(మొదటి పేజీ తరువాయి)**పంటపైనే నేరుగా యంత్రాలతో పంటనూర్పిలు చేయడంతో వ్యాపారస్తులు శనగ ధాన్యంలో మట్టి వచ్చిందని ధరలు తగ్గించడంతో పాటు క్వింటాలుకు ఇచ్చే తరుగు కన్న ఎక్కువ ధాన్యం తూకాలు వేస్తున్నారు. 23-2024 రబీపంట సాగులో సరైన వర్షం లేకపోవడంతో శనగ పంట సాగు చేసి రైతులు తీవ్రంగా నష్టపోయారు వంట సాగు కోసం వేసిన ధాన్యం కూడా రాని పరిస్థితి అప్పట్లో ఏర్పడింది కొన్ని ప్రాంతాల్లో పంట పొలాలను బీడుగా ఉంచుకోవలసిన పరిస్థితి ఏర్పడింది ఆ ఏడాదిగాను వంటల బీమా పరిహారం మంజూరు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు

గత ప్రభుత్వం రైతుల వాటతో పని లేకుండా పంటల బీమా కింద పంట నమోదు చేశారు పంటసాగు చేసి నష్టపోయిన బీమా పరిహారం అందలేదని రైతులు వాపోతున్నారు రైతు సంఘాల నాయకులుశనగ పంటకు పరిహారం అందించాలని కోరుతున్నప్పటికీ పరిహారం మంజూరులో కదలిక కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు ఏదేమైనా ఇంకా శనగ పంట నూర్పిళ్లల్లో రైతులు బిజీగా ఉన్నారు

## గ్రామస్తులే గెలిచారు

**(మొదటి పేజీ తరువాయి)**చూసి ఆ ఊర్లో ఉత్సాహవంతులైన యువకులు ఊరికోసం మరోసారి ఉద్యమించారు. రెవెన్యూ సదస్సుల్లోనూ, పీజీఆర్ఎస్ లోనూ ఫిర్యాదులు చేశారు. కాలేజీ యాజమాన్యానికి అధికాం పార్టీ తరపున సాయం అంతగా అందలేదు. దీంతో ఈసారి ఆ గ్రామ యువతను తొక్కిపెట్టడం కళాశాల యాజమాన్యం వల్ల కాలేదు. పంచాయతీ మంగళవారం కలెక్టర్ వద్దకు చేరింది. బోయినపల్లి గ్రామస్తులు, యాజమాన్య ప్రతినిధులు, రెవెన్యూ అధికారులను అందరినీ కూర్చోబెట్టి ఆయన ఒక నిర్ణయం తీసుకున్నారు. బోయినపల్లి గ్రామస్తులు వాళ్ల స్మశానాన్ని పూర్తిగా స్వాధీనంలోకి తెచ్చుకోవచ్చని, సిమెంటు రోడ్డులో స్మశానానికి వెళ్లకూడదని కాలేజోళ్లు అభ్యంతరం చెప్పడానికి లేదని స్పష్టం చేసినట్టు తెలిసింది. ఆ రకంగా ఎండార్స్మెంట్ ఇవ్వనున్నట్లు సమాచారం. కళాశాల ప్రతినిధులకు మాత్రం ఆయన పూర్తి స్థాయిలో హెచ్చరికలు జారీ చేసినట్టు విశ్వసనీయ సమాచారం. వాటర్ బాడీస్ జోలికెళ్తే మీరు సీఎం సీట్లో కూర్చున్నా నెగ్గించుకోలేరని, సుప్రీంకోర్టు ఆదేశాలు అంత స్పష్టంగా ఉన్నాయని, మరోసారి కబ్జాల జోలికిపోతే కళాశాల రోడ్డు మూసేస్తామని, తాళ్లపాక రోడ్డులోంచి పోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీనిపై బోయినపల్లి వాసులు కలెక్టరుకు ధన్యవాదాలు తెలుపుకొని తెల్లారగానే(బుధవారం) ఉదయమే జేసీబీ పెట్టి స్మశానాన్ని చక్కబెట్టే పనులు మొదలెట్టేశారు.

**నా కొడుకు కూడా పోరాడాల్సిందేనా అనుకున్నాను**

ఐదారుమందిమి గట్టిగా పట్టుబట్టాం. మేము ఎవరం కూడా పేరుప్రఖ్యాతుల కోసం ఈ పోరాటం చెయ్యలేదు. ఇక్కడ కాలేజీ పెట్టిన దగ్గర్నుంచి మాఊరికి ఈ సమస్య మొదలైంది. మొదట్లో మా నాయన కూడా పోరాడాడు. కానీ లాభం లేకపోయింది. తర్వాత నేను కొనసాగించాను. సాధించగల మా అనిపించింది. నా కొడుకు కూడా ఈ విషయంపై పోరాడాల్సి వస్తుందేమో అనిపించేది. సాధించలేక పోయినా సరే రాజీ మాత్రం పడకూడదను కున్నాం. మా ఊరికి కలెక్టర్ గారు చాలా మేలు చేశారు. **-బి జానకిరాం**

**మాక్కూడా రేటు కట్టారు**

మాక్కూడా రేటు కట్టారు. మీకెంత కావాలో చెప్పండి మేమే ఇస్తాం. మా స్మశానాన్ని మా ఊరికొదిలేయండి అని చెప్పి పంపించాం. మొత్తానికి ఇదొక అద్భుతమైన పని. అందరూ బాగా సహకరించారు. పడిపోయిన ప్రహరీ గోడను చూస్తుంటే ఆ ఆనందాన్ని ఎలా చెప్పాలో అర్థం కావడం లేదు. సొసైటీకి ఇలాంటివే కావాలి. చనిపోయిన మనిషిని మోసుకెళ్తుంటే ఈ దారి మాదంటూ వెళ్లనిచ్చే వాళ్లు కాదు. రెండు మూడు గంటలు ఆపి గొడవ చేసేవాళ్లు. ఎంత బాధగా ఉంటాదో మీరే చెప్పండి. **-బి మధు**

**ఊరంతా హ్యాపీన్నా...**

ఎన్ని ఏళ్లు పోరాడినామన్నా. ఏ ఒక్కరూ సహకరించలేదన్నా. మా ఊరోళ్ళు కూడా కొందరు మోసం చేశారు. మమ్మల్ని కూడా కొనాలని చూశారు. కానీ మేము మింగుడు పడేవాళ్లం కాదు. అందుకే కొనలేకపోయారు. ఏదేమైనా ఇప్పుడు ఊరంతా హ్యాపీన్నా. మీ వాళ్లు(మీడియా) కూడా బాగా సహకరించారన్నా, లేకపోతే ఇంత బాగ జరిగి ఉండేది కాదేమో! **-బి సుబ్బరాయుడు**

## రాజంపేటలో కోవర్టుల సరికొత్త రాజ'కీ'యం

**(మొదటి పేజీ తరువాయి)**సైకిల్ తొక్కి రాత్రి ఫ్యాన్ కింద సేద తీరాలి.ఇలా ప్లాన్ చేసి అధిష్టానానికి వారు తోపు వీరు తీపి అని చెప్తూ ఇలాంటి కోవర్ట్ అర్హతలు ఉన్న నాయకులకు పెత్తనం ఇప్పించి భవిష్యత్తులో రాజంపేట లో టిడిపి జెండా ఎగరకుండా,తెలుగు తమ్ముళ్ళు వైసిపి నీడలో ఉండేలా కోవర్టులు పక్కా ప్రణాళికతో టిడిపి అధిష్టానాన్ని కూడా బోల్తా కొట్టించి రాజంపేటలో భవిష్యత్తులో కూడా వైసీపీ జెండా రెపరెపలాడేలా, టిడిపి కనుమరుగయ్యేలా వ్యూహాలు రచిస్తున్నారని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

**భారీగా ఖర్చు పెట్టేందుకు రెడీ,,,**

రాజంపేటలో టిడిపి పెత్తనం కోసం భారీగా ఖర్చు పెట్టేందుకు కూడా నాయకుల సిద్ధమయ్యారు. టిడిపి ఇన్చార్జ్ తమకు అనుకూలమైన వ్యక్తికి వచ్చేలా చేసేందుకు కింద నుంచి పై వరకు ఎక్కడ ఎలా కొట్టాలో అలా కొడుతూ టిడిపి గన్ లో వైసిపి బుల్లెట్ ఉండేలా పక్క వ్యూహరచన రచిస్తున్నారు. ఇప్పటికే చాలామంది నాయకులు వైసిపి నాయకులతో చెట్టా పట్టాలేసుకొని తిరుగుతుండడం, అలాగే వైసిపి నాయకులకు పరోక్షంగా సహకరిస్తుండడం చూస్తుంటే పెత్తనం తమకు దక్కకపోయినా పర్వాలేదు, తమకు వ్యతిరేకంగా ఉన్న వారికి మాత్రం ధక్క కూడదు, కావాలంటే వైసిపి వారికి సహకరించేందుకైనా సిద్ధం కానీ తమకు రాణి పెత్తనం మరొక రాకూడదనే కోవర్ట్ రాజకీయాలను రాజంపేటలోనే చూడగలమని, ఎన్నికల ముందు, ఎన్నికల అప్పుడు, ఎన్నికల తర్వాత కూడా రాజంపేటలో విభేదాలు కొనసాగుతున్న వాటికి సరైన పరిష్కారం ఇవ్వకుండా అధిష్టానం కూడా కార్యకర్తల మనోభావాలతో ఆడుకుంటుందని, నేటికీ అధికారం వచ్చే ఎనిమిది నెలలు అవుతున్న రాజంపేట నియోజకవర్గంలో సంతోషంగా ఉన్న కార్యకర్త కనిపించకపోవడం బాధాకరమని పలువురు తెలుగు తమ్ముళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**టిడిపి కనుమరుగు కావడమే వారి లక్ష్యమా?**

గడచిన ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభావం స్పష్టంగా కనిపిస్తే, అన్నిటికంటే ముందుగా గెలవగలం అని నమ్మకమున్న రాజంపేట అసెంబ్లీ స్థానంలో టిడిపి ఓటమి చవిచూడటం కోవర్టు నాయకుల పనేనని విమర్శలు ఉన్నాయి. అయితే ఎన్నికల అప్పుడు ఎలా ఉన్నా ఎన్నికల తర్వాత కూడా రాజంపేటలో ప్రభుత్వ కార్యాలయాల కంటే టిడిపి కార్యాలయాలే అధికంగా ఉన్నాయని ప్రజలు చలోక్తులు విసురుతున్నారు. ఇప్పుడు కోవర్ట్ లు మరోసారి రాజంపేట పై అధిష్టానం ఏదో ఒక నిర్ణయం తీసుకుంటుంది అనే సంకేతాలు వెలువడుతున్న సమయంలో అదృష్టాన్ని బురిడీ కొట్టించి వైసిపికి అనుకూలంగా ఉండే వ్యక్తులకు రాజంపేట టిడిపి ఇన్చార్జి పదవి ఇప్పించాలని చేస్తున్న ప్రచారాలు చేస్తుంటే భవిష్యత్తులో రాజంపేటలో పసుపు జెండా ఎగరడం మాత్రం అసాధ్యం అనిపిస్తుందనీ, ఇప్పటికైనా అధిష్టానం గుర్తించి అసలైన టిడిపి నాయకునికి పెత్తనం అప్పగిస్తే తెలుగు తమ్ముళ్లు ఆత్మగౌరవంతో రాజంపేట నియోజకవర్గంలో తిరిగేందుకు అవకాశం ఉంటుందని, అలాకాకుండా వైసిపి ట్రాప్ లో పడితే మాత్రం టిడిపి జెండా పట్టుకున్న కార్యకర్త కూడా భవిష్యత్తులో పార్టీ కోసం పని చేసే అవకాశాలు ఉండమని పలువురు హెచ్చరిస్తున్నారు. మరి చూడాలి పార్టీ కోసం పని చేసిన వారికి పెత్తనం ఇస్తుందో లేక జిమ్మిక్కులకు లొంగిపోతుందో,,,

## ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలు,,

రాజంపేట ,మేజర్ న్యూస్: రాజంపేట పట్టణం అమ్మవారి శాల సమీపంలో బుధవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో కూలి పని చేసుకుని ఇంటికి పాదాచారి గా వెళుతున్న సాధక్ అల్లి (35) అనే యువకున్ని తిరుపతి వైపు నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. సాధక్ అల్లి తీవ్రంగా గాయపడి చెయ్యి నుజ్జు నుజ్జు కావడంతో హుటాహుటి న రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాథమిక చికిత్స నిమిత్తం తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్ ఆసుపత్రికి తరలించారు.ఆర్టీసీ బస్సు పోలీస్ స్టేషన్‌కు తరలించి,పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# కన్నుల పండుగగా జగదభి రాముని పౌర్ణమి కళ్యాణం

**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రెండవ అయోధ్య ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో బుధవారం పౌర్ణమి సందర్భంగా టిటిడి పర్య వేక్షణలో ఆలయ అర్చకులు శ్రీ సీతారామ కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పర్యవేక్షకులు వేదికను మామిడి తోరణాలతో అరటి పిలకలతో అలంకరించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు సీతారామ



ఉత్సవమూర్తులను పలు రకాలైన కనక భూషణ పుష్పతరువులతో అలంకరించి వేదికపై ఆసీనులను గావించారు. పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సాంప్రదాయ పద్ధతిలో స్వస్తి పుణ్యావాచనము, విశ్వక్సేనుని ఆరాధన, స్వామివారికి నూతన యజ్ఞోపవీత ధారణ, కంకణ పూజ, మధుపర్కం, స్వామి అమ్మవార్ల వంశవృక్ష ప్రకరణము, లగ్నఘట్టం, మహాసంకల్పం, కన్యాదానం, మహా మాంగల్య పూజ, మహా కలశపూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. కళ్యాణ ఘడియలు సమీపిస్తుండటంతో సీతారామ పౌర్ణమి కళ్యాణాన్ని కనులారా వీక్షించేందుకు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చిన భక్తుల సమక్షంలో కోదండ రామస్వామి పరమ పావనమైన కరముల స్పర్శతో లోకమాత సీతాదేవి మెడలో అర్చకులు భక్తి ప్రభక్తులతో మాంగల్య దారణ గావించారు.



కళ్యాణాన్ని తిలకించేందుకు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయానికి వచ్చి కళ్యాణంలో పాల్గొని కనులారా వీక్షించి మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆలయమంతా రామనామ సంకీర్తనలతో మర్మరోగింది. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. టీటీడీ వారు అందించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టిటిడి సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి

– జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు మండలంలోని రేగల్లు బాలంవారిపల్లి దొడ్డిపల్లి గ్రామాలలో బుధవారం అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ క్షేత్రస్థాయిలో భూమి పైకి వెళ్లి పంటలను పరిశీలించి రైతులతో సమావేశం జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని రైతు ఏ పంట వేసినను ఈ పంట నమోదు చేసుకోవాలని , రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి భూమి పాసుబుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్కు తీసుకుని వెళ్లి ద్వారా విశిష్ట సంఖ్యను పొందాలని రైతు భరోసా కేంద్రాల లో పనిచేస్తున్న ఆర్ఎస్కె సిబ్బంది ద్వారా భూమిపై వెళ్లి పంట నమోదు చేసుకోవాలని ఐడి విశిష్ట సంఖ్యను ఆర్.బి.కె అధికారులు పాస్ పుస్తకాలలో నమోదు చేస్తారని ఈ విధానం రైతుకు అన్ని విధాల లాభదాయకమని రైతు వేసిన పంట ఎండిపోయిన, సకాలంలో వర్షాలు పడక పంట నష్టంకలిగితే,అధికవర్షాలతోనీటమునిగిన పంటలకు,ప్రకృతివైపరీత్యాలవల్లకలిగేనష్టాలను అంచనా వేసి రైతుకు నష్టపరిహారం ప్రభుత్వం ఇస్తుందని అలా విశిష్ట సంఖ్య పొందని రైతుకు నష్టం జరిగితే ఎలాంటి నష్టపరిహారం ఇవ్వదని బి చంద్ర నాయక్ తెలిపారు.పీలేరువ్యవసాయ అధికారిని రమాదేవి, జోహార్, జ్యోతి పీలేరు మండల టిడిపి నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తో పాటు రైతులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహీత మర్రిపాటి రమేష్‌కు ఘనసన్మానం

– బాస్ వ్యవస్థాపకులు పీటీఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పివికె ఫౌండేషన్ చైర్మన్ మర్రిపాటి రమేష్ ఇటీవల సామాజిక సేవా విభాగంలో భారత్ వర్చువల్ యూని వర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందారు. ఈనేపథ్యంలో డాక్టర్ మర్రిపాటి రమష్ ను,స్థానిక భారతీయ అంబేద్కర్ సేన (బాస్) కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. బాస్ వ్యవస్థాపకుడు పి.టి.ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది.విశ్రాంత మండల విద్యాశాఖాధికారి ప్రజాకవి పోతబోలు రెడ్డప్ప,రిటైర్డ్ ప్రధానోపాధ్యా యులు దేవరిఒటి నరసింహులు, జర్నలిస్ట్ చామంచుల శ్రీనివాస్ గౌడలతోకలిసి పి.టి.ఎం శివప్రసాద్ గౌరవ డాక్టరేట్ పొందిన మర్రిపాటి రమేష్ ను శాలువలతో సత్కరించి, పూలమాల వేసి,జ్ఞాపికను బహుకరించి ఘనంగా సన్మానించారు.మర్రిపాటి రమేష్ గత రెండు దశాబ్దాలుగా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలనుఈ సందర్భంగా నేతలు కొని యాడారు. గౌరవడాక్టరేట్ పొందిన సందర్భంగా తననుఘనంగాసన్మానించినబాస్‌సంస్థ ప్రతినిధులకు రమేష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, ఉద్యమ గాయకుడు సొన్నికంటి రెడ్డెప్ప,బాస్ టౌన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ పఠాన్,నాయకులు బైనేని సురేష్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో వెంకటరెడ్డి సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

– మదనపల్లెలో వరుసగా మొదటి ఐదు స్థానాలు కైవసం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని వెంకటరెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫలితాలలో మెరిశారు.ఉత్తమ ప్రతిభ కనబర్చి అత్యంత మెరుగైన పర్సంటేజీలతో మదనపల్లె పట్టణంలోనే మొదటి ఐదు స్థానాలను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి,అధ్యాపకులు విద్యార్థులనుఅభినందించారు.ఈసందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో వెంకట రెడ్డి సిద్ధార్థ కళాశాలముందుంటుందన్నారు.అందుకు నిదర్శ నమే జేఈఈ మెయిన్స్ పట్టణంలో పట్టణం లోనే మొదటి ఐదు స్థానాలను కైవసం చేసుకోవడం జరిగిందని, ఇది తమ కళాశాలకు ఎంతో గర్వకారణమన్నారు. కళాశాలకు చెందిన తనుశ్రీ 93.88 శాతం పర్సంటేజీతో పట్టణంలోనే మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా,దేదీప్య సాయి 93.66 శాతంతో రెండవ స్థానం,మిథున్ హరిహరన్ 88.83 శాతంతో మూడో స్థానం,మహమ్మద్ సోహైల్ 85.38 శాతం పర్సంటేజీతో నాలుగవ స్థానం,మోక్షజ్ఞ రెడ్డి 80.30 శాతం పర్సంటేజీతో 5వ స్థానాన్ని కైవసం చేసుకొని విజయఢంకా మోగించారన్నారు. విద్యార్థులకు అంకితభావంతో విద్యాబోధన చేసిన అధ్యాపకుల కృషిని ఈ సందర్భంగా ప్రశంసించారు.ఇంతటి గొప్ప విజయానికి కారణమైన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అత్యంత వైభవంగా శ్రీలక్ష్మీ జనార్ధనస్వామి రథోత్సవం

– హాజరైన జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు

**రామసముద్రం,మేజర్ న్యూస్ :** రామసముద్రంలో వెలసిన శ్రీజనార్ధనస్వామి రథోత్సవం బుధవారం కన్నుల పండుగలా సాగింది.స్థానిక జనసేన నాయకుల ఆహ్వానం మేరకు మదనపల్లి జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు హాజరయ్యారు.ఇందులో భాగంగా జనార్ధన స్వామి వారికి అసిష్ట పూజలు నిర్వహించి, రథోత్సవం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ జనార్ధన స్వామి వారి ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండాలని,ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాతో జీవించాలని కోరుకున్నారు. ఈ రథోత్సవాన్ని ఆలయ కమిటీ అద్భుతంగా నిర్వహించిందని కితాబు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రామసముద్రం మండలం జనసేన నాయకులు కోలా హరి, జనార్దన్, పూల అంజప్ప,



లక్ష్మీపతి,మంజునాథ్,బ్యాంక్ మంజునాథ్, సూరి, సూర్య,లక్ష్మీనారాయణ,రమేష్,ప్రకాష్,స్టూడియో శీన,గిరీష్,సురేష్, శ్రీకాంత్ మదనపల్లి జనసేన కార్యకర్తలు జగదీష్ నాయిని,సోమశేఖర్, ఆదినారాయణ,సోను,నవాజ్,సత్య,ఉమా, అవినాష్, పునీత్, బీజో రామ సముద్రం మండల బలిజ కులస్తులు, టిడిపి,జనసేన,బిజెపి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ప్రయాణం ద్విచక్ర వాహనదారులకు శ్రీరామరక్ష

– మదనపల్లె ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావు వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** హెల్మెట్ ప్రయాణం ద్విచక్రవాహనదారులకు సురక్షితమని మదనపల్లె ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావు పేర్కొన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం పట్టణంలోని మిషన్ కాంపౌండ్ నుండి హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీని ఆర్టీఓ ప్రారంభించారు. ప్రయాణాలు చేసేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,తద్వారా వారి కుటుంబానికి భరోసా కల్పించాలన్నారు.కొన్నిసార్లు ప్రమాదాలకు గురైతే హెల్మెట్ ఉంటే ప్రాణాల నుండి బయటపడవచ్చునని,హెల్మెట్ శ్రీరామ రక్ష అన్నారు.అనంతరం ఎంవిఐ శివలింగయ్య మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలు,రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడమే రహదారి భద్రత మాసోత్సవాల ముఖ్యఉద్దేశ్యమన్నారు.ఈ మాసోత్సవాలలో భాగంగా పోలీస్ శాఖతో కలిసి ప్రజలకు పెద్దఎత్తున అవగాహన కల్పించామన్నారు.కావున ప్రజలు రహదారిభద్రతనియమాలుపాటించిప్రమాదాలనివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంవిఐలు శ్రీహరి,దినేష్ చంద్ర,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి రవాణా శాఖ,పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రామిరెడ్డి ధ్వజారెడ్డి దంపతులను సన్మానించిన మాజీ మంత్రి



**రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైసీపీ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం సాయంత్రం తిరుపతిలో స్థానిక వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి దంపతులు మాజీ మంత్రిని తమ ఇంటికి వచ్చిన సందర్భంలో ఆయనను ఘనంగా సన్మానించి, శాలువాతో పూలమాలతో స్వాగత సత్కారాలను రామిరెడ్డి ధ్వజారెడ్డి దంపతులతో పాటు రామిరెడ్డి యూత్ రామచంద్ర రెడ్డిని ఆహ్వానించారు.

# మల్లయ్య కొండ పశువు అమ్మకంపై పోలీస్ విచారణ

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మల్లయ్య కొండ మహాశివునికి దాతలు పశువులు దానం ఇవ్వడం ఆనవాయితీ. ఆ పశువుల్లోఓ కోడె దూడ ఇతర పశువులను కుమ్ముతోందని అమ్మడం జరిగింది. దాని బదులుగా వేరే కోడె దూడను కొంటామని ఆలయ ఈవో తెలిపారు. అయితే ఎవరి అనుమతితో పశువును అమ్మారని స్థానిక టిడిపి నాయకులు బురుజు వెంకటరమణ,పురుషోత్తం,వీరాంజనేయులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు బుధవారం ఎస్సై లోకేష్ రెడ్డి ఆలయ ఈవో మునిరాజా తోబాటు ఫిర్యాదు దారులతో విచారణ జరిపి సమస్య పరిష్కరించి భవిష్యత్తులో దేవాదాయ శాఖకు సంబంధించిన పశువులు, ఆదాయ వనరుల క్రయ, విక్రయాల పై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా అందరి ఆమోదంతో చట్టబద్ధంగా చేపట్టాలని వారికి హితవు పలికారు.



పశువు అమ్మకం పై విచారణ చేపడుతున్న ఎస్ ఐ లోకేష్ రెడ్డి

# రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు రేంజ్ డిఐజి




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ను కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసుల వివరాలు, స్టేషన్ రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిధిలోని నేరాల సంఖ్య, స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదలతో ప్రవర్తిస్తూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, చట్ట పరిధిలోబాధితులకున్యాయంచేయాలని పోలీసులకు సూచించారు. ప్రతివారం మహిళా పోలీసులతో కలిసిపాఠశాలల్లో,పబ్లిక్‌ప్రదేశాలలో మాదకద్రవ్యాలు, బాల్యవివాహాలు, మహిళలపై జరిగే నేరాలు, ఆన్ లైన్, సైబర్ మోసాలు, వైట్ కాలర్ నేరాలు తదితర విషయాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అపార్ట్మెంట్ లు, షాపుల్లో సి.సి కెమెరాలప్రాముఖ్యతవివరించివాటిని అమర్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసు అధికారులు , మహిళా పోలీసులు



బాగా పనిచేసి లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులు రాజీ, పరిష్కారం అయ్యే విధంగా చూడాలని సూచించారు. ట్రాఫిక్, ఈ చలాన్‌లపెండెన్సీని తగ్గించే విధంగా చూడాలన్నారు. డీఐజీ వెంట జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి,రాయచోటిరూరల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజా రమేష్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ తులసిరామ్, రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, నరసింహారెడ్డి, అబ్దుల్ జహీర్, శ్రీనివాస్ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# చెన్నై కంపెనీలతో మిట్స్ ఎంబీఏ విభాగం అవగాహన ఒప్పందం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఏం.బి.ఏ విభాగము వారు చెన్నైలోని ఇన్స్పియిర్ సాఫ్టెక్ సొల్యూషన్స్ మరియు ధార హెచ్‌ఆర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టింగ్ కంపెనీ వారితో బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఆ సంస్థల ఫౌండర్ అండ్ సి.ఈ.ఓ డాక్టర్ కార్తికేయ భాను,మేనేజింగ్ డైరెక్టర్,సి.ఏ ఆనంద మరియు విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి ఒప్పందపత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ కార్తికేయ భాను మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా ఇంజనీరింగ్,ఏం.బి.ఏ ఏం.సి.ఏ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, అకడమిక్




ప్రాజెక్ట్‌లు, ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ ఆఫర్‌లలో అవకాశాలను అందించడం,విద్యా వృత్తిపరమైన వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు అన్నారు. ప్రస్తుత అధునాతన టెక్నాలజీపై విద్యార్థులకు దినదినాభి వృద్ధినే తెలియజేయడంఅప్లికేషన్‌డెవలప్‌మెంట్‌పై హ్యాండ్-ఆన్ సెషన్‌ను నిర్వహి స్తామని డాక్టర్ కార్తికేయ భాను అన్నారు. కోడింగ్ ఎడ్జ్: సమస్య పరిష్కారంలో జావా డిఎస్ఏ పాత్ర పై విద్యార్థులకు అవగహన కల్పించారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి,పోటీ ప్రోగ్రామింగ్ పరిశ్రమ-స్థాయి అప్లికేషన్‌లలో విస్తృతంగా ఉపయోగించే బహుముఖ ప్రోగ్రామింగ్ భాషగా జావా ఎలా పనిచేస్తుందో నొక్కిచెప్పారు. సమస్య-పరిష్కారానికి వెన్నెముకగా (డిఎస్ఏ) పాత్రను మరియు సంక్లిష్ట సాంకేతిక సవాళ్లకు పరిష్కారాలను విద్యార్థులకు తెలియజేసారు. వాస్తవ ప్రపంచ సమస్యలను పరి ష్కరించడానికి జావాను డేటా స్ట్రక్చర్ తో అను సంధానించే పద్ధతులను విద్యార్థులకు తెలియజేశారు. కోడింగ్‌ఇంటర్వ్యూలలో రాణించడం, ప్రోగ్రామింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరచడం పోటీ ప్లాట్‌ఫారమ్‌లలో ఈ నైపుణ్యాలను పెంచుకోవడం కోసం విద్యార్థులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, కళాశాల ఐ.ఐ.ఐ.సి సెల్ ఇంచార్జ్ డాక్టర్ జైస్వాల్,శ్రీకాంత్,ఈవెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నగర పంచాయతీ అభివృద్ధికి అడ్డుగా మారిన భూకబ్జాదారులు

– వారి ఆగడాలని అరికట్టాలని ప్రజలు విజ్ఞప్తి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రభుత్వ స్థలం కనిపిస్తే మాదేనంటూ అధికారులపై చిందులేస్తూ నకిలీ పత్రాలతో న్యాయస్థానాలకు వెళ్లి అధికారుల విధులకు ఆటంకం కలిగిస్తూ ముచ్చెమటలు పట్టిస్తున్న కబ్జాదారులు బి.కొత్తకోట పట్టణం జ్యోతి బస్టాండులో 1938లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బస్ షెల్టర్ నిర్మించడం జరిగింది. అందులోనే తాత్కాలిక మరుగుదొడ్లను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న బస్ షెల్టరును ఇటీవల నగర పంచాయతీ కమిషనర్ తొలగించి ప్రజల అవసరాల దృష్ట్యా దానిస్థానంలో నూతనంగా మరుగుదొడ్లను నిర్మాణంచేపట్టడానికివెళ్తున్నఅధికారులను కబ్జాదారులు అడ్డుకుంటున్నారు. ఇదేంటని నగర పంచాయతీ కమిషనర్ ప్రశ్నించడంతో ట్యాంకు నిర్మించిన స్థలం ట్యాంకు మాదేనంటూ అధికారులపై ఎదురు తిరుగుతున్నారు. నిత్యం50వేలపైచిలుకు ప్రయాణికులు బి.కొత్తకోటకు వివిధ అవసరాల దృష్ట్యా వస్తుంటారు ముఖ్యంగా మహిళలకు పట్టణంలో కనీససౌకర్యాలు(మరుగుదొడ్లు)సైతం లేకపోవడంతో ప్రజలు,ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు చొరవ



చేసుకుని కబ్జా రాయళ్లకు కళ్లెం వేయకపోతే పట్టణంలోఒక్కప్రభుత్వ స్థలం కూడా ప్రజా అవసరాలకు మిగలదని,అంతా కబ్జాల పర్వం అయిపోతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలువురు పార్టీలను అడ్డం పెట్టుకొని అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.

# మహా శివుని ఆశీస్సులు ప్రజలందరికీ అందాలి

దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె కు సమీపంలోని మల్లయ్య కొండ మహాశివుని ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఉదయం జయచంద్రారెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, కురబలకోట మండల పార్టీ అధ్యక్షుడు సురేంద్రలకు ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప స్వామి శివమాల ధారణ గావించారు. ఈ సందర్భంగా వారు స్వామివారి కి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు నిర్వహించారు. ఆలయ ఈవో మునిరాజా శివ మాల ధారణ స్వాములను దృశ్యాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా



జయచంద్రారెడ్డి స్వామి మల్లయ్య కొండ మహా శివరాత్రి పర్వదినాన జరిగే ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకుని హాజరయ్యే భక్తులకు ఎలాంటి లోటుపాట్లులేకుండా చూడాలని ఈవో మునిరాజాకు సూచించారు. అనంతరం గౌరమ్మ ఆలయం, వెలుగు మల్లమ్మ ఆలయాల్లో పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవ కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు,ఆనంద, పెద్దేరు ప్రాజెక్ట్ చైర్మన్ కొటాల శివకుమార్, గంగుల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ నాయుడు, సోమశేఖర్, కాలా నారాయణ, పెద్ద వీరభద్ర, జైపాల్ నాయుడు,, మధు,ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప, కొండ కిట్ట, మాధవరెడ్డి, అల్లావుద్దీన్, రాజన్న, పీర్ల మాబు, ఐసుల కిట్ట, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పూర్తిగా మరమ్మత్తులు చేపట్టాలని వినతి

ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** విజయవాడలోని ఎన్ హెచ్ ఐ ఆర్వోని రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కలిసి వారి కార్యాలయంలో కడప టు రేణిగుంట నుంచి జరగవలసిన రోడ్డు మరమ్మత్తు, కొత్త పనులపై ఆర్వో కి వినతి పత్రం అందజేశారు. పూర్తిస్థాయిలో కడప రేణిగుంట రోడ్డు లో గుంతలు పుడ్చడం ఇంకా కొన్ని చోట్ల జరగలేదని, అవి కూడా తొందరగా పూర్తి చేయాలనీ ఆర్వో ని కోరారు. శాసనసభ్యులు అరవ శ్రీధర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయంలో నలుగురు ఎమ్మెల్యేలు ముగ్గురు ఎంపీలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో యన్ హెచ్ ఎ ఐ అధికారులు టెండరు పక్రియ పూర్తి చేసిన పనులు ఇంతవరకు మొదలవడానికి కనీస ప్రయత్నం చేయకుండా కాలయాపన చేశారని, కడప రేణిగుంట రోడ్డులో వాహనాల సంఖ్య పెరగడం వలన మూడు జిల్లాల పరిధిలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తొందరగా పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఎన్‌హెచ్ఐ ఆర్‌ఓని కోరినట్లు అరవ శ్రీధర్ తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణ టిడిపి కార్యాలయంలో బుధవారంముఖ్యమంత్రిసహాయనిధిచెక్కులపంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు సుగవాసి బాలసుబ్రమణ్యం పాల్గొనీ ఏడు మంది బాధితులకు దాదాపు పది లక్షల రూపాయల చెక్కుల పంపిణీ చేశారు. బాధితులతో పాటు టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సుగ వాసి బాలసుబ్రమణ్యంమాట్లాడుతూఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు ఏడు మందికి దాదాపు పది లక్షలరూపాయలచెక్కులుఅందజేసినట్లుతెలిపారు. రాజంపేట నియోజకవర్గసర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

# వాహనంతో సహా ఎర్ర చందనం స్వాధీనం

నిందితుడు అరెస్ట్

**పీలేరు మేజర్‌న్యూస్ :** నిఘా విభాగానికి అందిన సమాచారం మేరకు అన్నమయ్య జిల్లా పీలేరు చిత్తూరు జిల్లా కల్లూరు మార్గమధ్యంలో 12వ తేదీ బుధవారం ఉదయం తాను తాన సిబ్బంది కలిసి ఎంజీఆర్ కాలేజ్ రోడ్డు వద్ద వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ జీరో త్రీ ఎంజి 5564 అనే వాహనం జోరుగా దూసుకెల్లడంతో ఆ వాహనాన్ని వెంబడించమని వాహనం అశోక్ నగర్ వద్ద వదిలి 5 మంది దుండగులు పారిపోగావెంగదేశన్( 41)అనే డ్రైవర్ అదుపులోకి తీసుకున్నామని పీలేరుఫ్లయింగ్ స్క్వాడ్ గురు ప్రభాకర్ బుధవారం మధ్యాహ్నం తెలిపారు. శేషాచలం అడవుల నుండి తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందన దుంగలు 9 ఉన్నాయని వాటి బరువు 301 కిలో ఉందని విలువసుమారు 15 లక్షలు అని గురు ప్రభాకర్ తెలిపారు. ఈ దాడులలో ఎఫ్ ఆర్ వో చంద్రశేఖర్, ఎఫ్ బి ఓ ప్రతాప్, కుప్ప స్వామి పాల్గొన్నారు



# మున్సిపాలిటీ పరిధిలో వైకాపా కౌన్సిలర్లు టిడిపి పార్టీలోకి చేరికలు

## కొద్ది రోజులలోనే పులివెందులలో వైసీపీ పార్టీ ఖాళీ అవడం ఖాయం - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి




పులివెందుల, మేజర్‌న్యూస్: కొద్ది రోజుల్లో పులివెందులలో వైసీపీ పార్టీ ఖాళీ అవ్వబోతుందని, మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి వైసీపీ కౌన్సిలర్లు వరుసగా రోజుకొకరు టిడిపి పార్టీ వైపు పూర్తిగా చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని బీటెక్ రవి నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో వైకాపా నాయకులు టిడిపి పార్టీలోకి చేరడం జరుగుతుందని బిటెక్ రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీలో ఇటీవలగా నీటి అవసరాల కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. క్రిస్మస్ ,జనవరి, సంక్రాంతి పండుగలో క్రిస్టియన్ కాలనీ గుంత బజార్ బాక్రాపురం పలు వార్డులలో, నీళ్లు రాక తీవ్ర అవస్థలు పడ్డారు. ఇది తెలుసుకున్న ఇన్చార్జి బీటెక్ రవి హుటాహుటిన ఎక్కడ అవసరమైతే అక్కడ బోర్లను వేయించి నీటి సమస్య లేకుండా తీర్చారు. మున్సిపాలిటీ టిడిపి చేతిలో లేకున్నా ప్రజల కోసం ముందుకు నడుస్తున్నారు. ఇది మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గమైనప్పటికీ ఇక్కడ రోడ్ల సమస్యలు నీటి సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని ఎలాంటి అభివృద్ధి జరగలేదని పార్టీపై జగన్ పై నమ్మకం లేకే బీటెక్ రవి నాయకత్వం పై నమ్మకంతో మేం పార్టీలో చేరుతున్నామని కౌన్సిలర్లు తెలిపారు. రానున్న రోజుల్లో భారీ ఎత్తున చేరికలు ఉంటాయని, పులివెందుల నియోజకవర్గంలో వైసిపి పార్టీ ఖాళీ అవుతుందని. ఇద్దరు ముఖ్యమంత్రులుగా చేసిన పులివెందులకు అభివృద్ధి ఏమీ లేదని రోడ్లు అద్వాన పరిస్థితిలో ఉన్నాయని, తాగేందుకు నీరు కూడా లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. బోర్లు వేసి తాగునీటి సమస్య తీరుస్తు న్నామని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇక్కడ ఎలాంటి వసతులు కావాలో ప్రజలు ఏమి కోరుకుంటున్నారో అవన్నీ నెరవేరుస్తామని బీటెక్ రవి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతం



వేంపల్లి, మేజర్‌న్యూస్: మాఘ పూర్ణమి సందర్భంగా వేంపల్లెలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు అచ్యుత్ నారాయణాచార్యుల నేతృత్వంలో శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతం భక్తి శ్రద్ధలతో నిర్వహించామని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మాఘము అంటే యజ్ఞమని,యజ్ఞ,యాగాలూ, పవిత్రమైన దైవకార్యాలు చేయడానికి అత్యున్నతమైనదిగా మాఘ మాసాన్ని పెద్దలు ప్రస్తుతించారన్నారు. అలాంటి మాఘ మాసంలో పరమ విశిష్టమైన రోజు మాఘ పౌర్ణమి. దీన్నే మహా మాఘి అని కూడా అంటారని తెలిపారు. ఈ రోజు చేసే సముద్ర,నదీ స్నానాలు, పూజలు అపారమైన ఫలాలను ఇస్తాయన్నది శాస్త్రవచనమని తెలిపారు. ల లితా జయంతి కూడా ఇదే రోజు కావడం మాఘ పౌర్ణమికి ఉన్న మరో ప్రత్యేకత అన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూమి ఉన్న ప్రతి రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు చేసుకోవాలి

## మండల వ్యసాయాధికారి రమేష్



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. అందులో భాగంగా మండల వ్యసాయాధికారి రమేష్ ఇప్పట్ల, అక్కులుగారి పల్లె గ్రామాలలో జరుగుతున్న రైతు గుర్తింపు సంఖ్య నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. అని ఆయన అన్నారు. కాబట్టి రైతు సోదరులందరు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ప్రతి ఒక్క రైతు నమోదు చేసుకోవాలని తెలియచేశారు. రైతులు వారి యొక్క ఆధార్ నెంబర్ ,ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ , పట్టాదారు పాస్ బుక్ తీసుకొని రైతు సేవా కేంద్ర సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకుడాల, ఇప్పట్ల, రైతు ేసవ కేంద్ర సిబ్బంది మౌనిక, హరిసిల్ప, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో రూ.15 లక్షల గోలీమార్

కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలంలోని గుంటువారి పల్లె వనంలో తోటలకు జామ చెట్లను మంజూర చేయించుకొని పొలాలలో ఎటువంటి చెట్లు నాటకుండా అధికారులతో కుమ్మక్కై కలిసి రూ.15 లక్షలు కాజేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వంలో మండలంలో లేని వారి పేర్లు పై పనులు చేసినట్టు మస్టర్లు సృష్టించి దాదాపు 15 లక్షలు దోచుకున్నట్టు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ ఘటనపై జిల్లా అధికారులకు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కల్తీ ఆహారం విక్రయాలు చేస్తే చర్యలు

## ఫుడ్ సేఫ్టీ అధికారి హరిత




వేంపల్లె మేజర్‌న్యూస్: ప్రజలకు కల్తీ ఆహారాన్ని విక్రయాలు చేస్తే అలాంటి దుకాణాదారులపై కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ అధికారి హరిత హెచ్చరించారు. బుధవారం వేంపల్లెలో కూల్‌డ్రింక్ షాపులు, జ్యూస్ షాపులు, హెూటళ్లును ఫుడ్ సేఫ్టీ అధికారి హరిత ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో జ్యూస్ దుకాణాదారులు కల్తీ లేకుండా విక్రయాలు చేపట్టాలని కోరారు. ఆహార భద్రత చట్టం 2005 నిబంధనలను లోబడి వ్యాపారం చేయాలని కోరారు. ప్రజలకు నిబంధనలకు విరుద్ధంగా కల్తీ ఆహారం కాని, కల్తీ జ్యూస్‌లు కాని విక్రయాలు చేయరాదని చెప్పారు. కల్తీ ఆహారం, జ్యూస్‌లు విక్రయాలు చేస్తే అలాంటి వారిపై కేసులు కూడ నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి హెూటళ్ల యాజమానులు, జ్యూస్ దుకాణాదారులు లైసెన్సులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుల్ నజీర్, ఫుడ్ సేఫ్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# సొంత భూమి కలిగిన పతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్ట్రేషన్

## మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి




కమలాపురం, మేజర్‌న్యూస్: మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం దాది రెడ్డిపల్లి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలలో నిర్వహించడం జరిగింది. కమలాపురం మండలం రైతు సోదరులకు అందరికీ విజ్ఞప్తితో మండల వ్యవసాయ అధికారి ఎం.సరస్వతి తెలియజేయడమేమనగా రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకుని రావడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుందని. కావున ప్రతి రైతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే ఈ 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు వారి పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ లేదా 1బి అడంగల్, ఆధార్ జిరాక్స్ మరియు ఆధార్ నెంబర్ కు లింకు అయిన ఫోను తీసుకుని రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సిబ్బందిని కలిసి నమోదు చేయించుకోవాలన్నారు. రైతుకు ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు పంట బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చూస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. భూమి ఆధారిత పథకాలైన పిఎం కిసాన్ సన్మాన్నిధి పథకము, చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పథకము, పంట బీమా లబ్ధిపొందుటకు పంట రుణాలపై వడ్డీ రాయితీ, వ్యవసాయ శాఖ యంత్ర సేవా పథకము రాయతీపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మ సేద్యంపై రాయితీ క్రింద బిందు సేద్య పరికరాలు, ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు కొరకు రైతు సేవ కేంద్రాల ద్వారా తదితర పథకాలు నేరుగా పొందే వీలు కలుగుతుంది. ఎరువులు మరియు విత్తనాలను రాయితీతో పొందువచ్చునన్నారు. నీటి పారుదల,తెగుళ్లు నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు పొందడానికి తోడ్పడుతుంది కావున గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలియజేశారు. అదేవిధంగా ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఫార్మర్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో కొర్ర పంటను పరిశీలించి, ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ ను గూర్చి వివరించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు కె . బాబు మరియు రైతులు పాల్గొన్నారు.

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన




కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని పిడుగుపల్లి గ్రామపంచాయతీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో తల్లులకు, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ మాట్లాడుతూ, ఈ చట్టం 1994లో ఏర్పాటయిందని, అన్నారు. భ్రూణ హత్యలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని తెలిపారు. !బేటి బచావో బేటి పడావో లో భాగంగా అందరూ సమానమేనని వారు తెలిపారు. గర్భస్థ శిశువు ఆడ మగ తెలుసుకోవాలని తల్లిదండ్రులు హాస్పిటల్లో స్కానింగ్ తీసినట్లు తెలిస్తే వారు శిక్షకు బాధ్యులని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య కారి కంభంపాటి సాయి తేజ, అంగన్వాడి టీచర్ జోష్విన్, ఆశ నాగజ్యోతి , మహిళా పోలీస్, గర్భిణీ స్త్రీలు ,బాలింత లు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజలను బాదడంలో వైకాపా, టిడిపి దొందూ దొందే

మందు బాబులను కూడా వదల లేదు.
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసరెడ్డి



పులివెందులఅర్బన్, మేజర్‌న్యూస్ : ధరలు,చార్జీలు,పన్నులు పెంచి ప్రజలను బాదడంలో వైకాపా, టిడిపి దొందూ దొందే. జగన్ ప్రభుత్వం 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి విద్యుత్ వినియోగదారుల పై దాదాపు 25,000 కోట్ల రూపాయల అదనపు భారం మోపిందని, 2 సార్లు ఆర్టీసి చార్జీలు పెంచి దాదాపు రు 900 కోట్ల అదనపు భారం ప్రయాణికులపై మోపిందని పులివెందుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసుల రెడ్డి విమర్శించారు. పెట్రోల్, డీజిల్‌పై అదనపు వ్యాట్, రోడ్డు సెస్ విధించి దాదాపు రూ.80,000 కోట్ల అదనపు భారం మోపింది. చెత్త పన్ను వేసిందన్నారు. ఇసుక ధరను పెంచిందన్నారు. మద్యం ధరలను పెంచిందన్నారు. ఆస్తి పన్ను పెంచింది. ఈ విధంగా జగన్ ప్రభుత్వం దాదాపు 2 లక్షల 40 వేల కోట్ల అదనపు భారం ప్రజలపై మోపిందన్నారు. మేము అధికారంలోకి వస్తె అదనపు భారం మోపం. ఇంకా తగ్గిస్తాం అని టిడిపి కూటమి ఎన్నికల ముందు ఎన్నికల సందర్భంగా చెప్పిందన్నారు. ప్రజలు నమ్మి ఓట్లు వేశారని, కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. 8 నెలలయింది. ప్రజలపై బాదుడు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ. 15,485 కోట్ల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల పై మోపింది.గ్రామాలు,పట్టణాలు,నగరాలలో భూములు,స్థలాలు నిర్మాణాలపై ,రేకుల షెడ్లు,మట్టి ఇళ్లపై కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు 20 శాతం పెంచిందని, ఇటీవలనే మద్యం ధరలు సీసాపై రూ.10 పెంచిందని, త్వరలో యూజర్ చార్జీలు వేయబోతోందన్నారు. జీఎస్టీ పై 1శాతం వరద సెస్ వేయబోతోందని, ఈ బాదుడు కార్యక్రమం తప్పదని ముఖ్య మంత్రి పేర్కొన్నారు. ఇది నమ్మించి మోసగించడం కాదా మాట తప్పడమే ఈ విషయమై కూటమి ప్రభుత్వం పునరాలోచించాలని పేర్కొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో భూమిరెడ్డి ఉమాదేవి ప్రత్యేక పూజలు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో భూమి రెడ్డి ఉమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మాఘ మాసం మాఘ పౌర్ణమి పురస్కరించుకుని పులివెందులలోని శ్రీ పద్మావతి సమేత వెంకటరమణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు లో భాగంగా ఘనంగా రథోత్సవం నిర్వహించగా భూమిరెడ్డి ఉమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ బేస్ క్యాంపులను తనిఖీ చేసిన డిఎఫ్ఓ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : కడప అటవీ నిఘా విభాగం డిఎఫ్ఓ రాజశేఖర్ బాబు, వారి బృందం కలసి వనిపెంట రేంజ్ పరిధిలోని ఎర్రచందనం ఎక్కువగా ఉన్న ప్రదేశాలను తనిఖీ చేశారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన బేస్‌క్యాంపులను తనిఖీ చేసి అక్కడే బసచేసి ఎఫ్‌బీఓలు, ప్రొటెక్షన్ వాచర్లను బేస్‌క్యాంప్ నిర్వహణ నివాసితులకు అడవులకు నిప్పు పెట్టడం వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం రేంజ్ కార్యాలయంలో రేంజ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఎర్రచందనం పరిరక్షణకు, వన్యప్రాణుల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. సిబ్బంది యొక్క మౌలిక విధులను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో నిఘా విభాగం రేంజ్ ఆఫీసర్ రామ్లల నాయక్, వనిపెంట రేంజ్ ఆఫీసర్ ప్రణీత్ రావు, బీట్ అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో 3, 4 తరగతుల్లో నూతన నియామకాలు చేపట్టాలి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :ఎల్ఐసిలో కేవలం ఈ ఆర్థిక సంవత్సరం 9 నెలలలోనే 3,130 మంది క్లాస్ 3, 4 తరగతుల్లో సిబ్బంది తగ్గిందని, పాలసీదారులకు మెరుగైన సేవలందించేందుకు నూతన నియామకాలు తక్షణ అవసరమని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం జమ్మలమడుగు బ్రాంచి కార్యదర్శి. డి.నరసింహ డిమాండ్ చేశారు. బ్రాంచి అధ్యక్షుడు ఎ.బాలరాజు దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థలో నూతన నియామకాలు చాలాకాలంగా జరగడంలేదని తక్షణం ఈ క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి లో 86% మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ప్రాతినిధ్యం వహిస్తోందని, బ్యాంకులలో, సాధారణ బీమా రంగంలో, ఇతర రంగాలలో ఇచ్చినట్లుగా తమ సంఘానికి కూడా గుర్తింపు పునరుద్ధరించాలని అన్నారు.లేనిపక్షంలో, ఫిబ్రవరి 20 న గంటపాటు దేశవ్యాప్తంగా ఎల్ఐసి సిబ్బంది సమ్మె నిర్వహిస్తారని అన్నారు.బ్రాంచి మేనేజర్ కు మెమోరాండం సమర్పించడం జరిగినది.నూతన నియామకాలు, యూనియన్ గుర్తింపు అంశాలపై తమ ఆకాంక్షలను ఎల్ఐసి సీఈవోకు తెలియజేయాలని విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీకృష్ణనాయక్, బ్రాంచి సీనియర్ ఉద్యోగి డి.వి.సుబ్బయ్య, బ్రహ్మయ్య, దాఊద్ బాష, బాష, మునెయ్య, రాదయ్య, నాగరాజు, కే.సుబ్బ రాయుడు, జనార్దనయ్య, ప్రభావతి, ఆఫీస్ బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి చైతన్య జూనియర్ కళాశాల జేఈఈ మెయిన్స్ విజయకేతనం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: 11 -2 -2025వ తేదీ మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫస్ట్ సెషన్ ఫలితాలలో శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజ్ విజయదుందుబి పులివెందుల పట్టణంలో మరి ఏ కాలేజీ సాధించలేని ఫలితాలను సాధించుటలో అగ్రగామిగా నిలుస్తున్నదని గర్వంగా చెబుతున్నామన్నారు. శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజీ జేఈఈ మెయిన్స్ నందు ఎస్. హర్షద్ అలీ (హెచ్.నం.25 0310675646)కి 90.38 పర్సంటేజ్‌తో పులివెందులలో టౌన్ టాపర్ నిలిచినందుకు కళాశాల ప్రిన్సిపల్ గంగిరెడ్డి, లక్ష్మీనారాయణ, మహేంద్ర అధ్యాపక బృందం అభినందించడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ ఏ. నారాయణరెడ్డి డైరెక్టర్ ఏ. నీరజ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలను ఐఐటి, జేఈఈ మెయిన్స్, నీట్‌లలో సాధించడానికి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి 2025 -2026 విద్యాసంవత్సరం నుండి నూతన విద్యా విధానంలో భాగంగా బాలబాలికలకు వేరువేరు క్యాంపస్, హాస్టల్ వసతితో, ఆకాశ్ విద్యా సంస్థల వారి అనుసంధానంతో కోచింగ్ ఇప్పించి మంచి రిజల్ట్ తెప్పించుటకు కృషి చేస్తామని తెలిపారు.

# రోడ్డుపైకి మురికి నీరు-పట్టించుకోని అధికారులు

హ్యూమన్ రైట్స్ పబ్లిసిటీ ఆఫీసర్,



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని ఒకటవ సచివాలయం ఎదురుగా ప్రధాన రహదారిలో మురికి నీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ పబ్లిసిటీ ఆఫీసర్ ఫణి రావు పేర్కొన్నారు. వైశ్య బజార్, ఒకటో సచివాలయం మీదుగా ప్రధాన రోడ్డు వరకు మురికి కాలువ ఉంది. ప్రస్తుతం సచివాలయం ఎదురుగా డ్రైనేజీ కాలువ నిండి ఉండడం వల్ల మురికి నీరంతా రోడ్డుపైకి ప్రవహిస్తోంది. ప్రతి నిత్యం అధికారులు ప్రజాప్రతినిధులు ఈ దారి వెంట వెళుతూ చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ విధంగా మురికి నీరు రోడ్ల పైకి రావడంతో ప్రజలు విషజ్వరాలు, పలు రకాల రోగాల బారిన పడే అవకాశం ఉందని వారన్నారు. వెంటనే అధికారులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించి మురికి నీరు రోడ్లపైకి రాకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను అమ్మకపు ప్రదర్శన ప్రారంభించినట్లు జిల్లా మార్కెటింగ్ ఎన్ఎఫ్ఏ శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సూచనలు మేరకు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు యం.టి. ప్రతాప్ సహకారంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో చుట్టూ పరిసరాల ప్రాంతాల్లో పండించిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ ప్రతిరోజు హాస్పిటల్ కు వచ్చే రోగులు ఆరోగ్యం గురించి తినే ఫుడ్ గురించి వచ్చిన గర్భిణీలు బాధితుల అనారోగ్యానికి కారణం మీరు తిన్న కల్తీ ఆహారమే కారణం అన్నారు. ఇకపై అందరూ మేల్కోవాలని ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు పంట్లను తీసుకోవాలని సూచించారు. కూరగాయలు, గడ్డ జాతి, పండు ఆకుకూరలతో పాటు వ్యాల్యూ అడిషన్ ఉత్పత్తుల అమ్మకపు ప్రదర్శన చేయడం మన అదృష్టమన్నారు. అనంతరం మార్కెటింగ్ మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రతి వారంలో ఒకరోజు అమ్మకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు అంతేగాక ప్రకృతి వ్యవసాయంలో మానవుని మనుగుడా మాత్రమే కాదు పర్యావరణం కాలుష్యము భూమాత ఆరోగ్యము ముడిపడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ, %మీ% లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ లోరుణాలు అర్హులైన అందరికీ మంజూరు చేయాలి : డివైఎఫ్ఐ



బద్వేల్, మేజర్‌న్యూస్. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన బిసి,ఓబీసీ కార్పొరేషన్ రుణం రాజకీయపరంగా కాకుండా అసలైన నిరుపేద యువకులకు అదేవిధంగా అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్‌లు తెలిపారు. బుధవారం బద్వేల్ పట్టణంలో పట్టణ నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందలాది మంది నిరుద్యోగ యువత స్వయం సంపాదన కోసమే రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్నారని రుణాల మంజూరు విషయంలో పారదర్శకంగా ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు మంజూరు చేయాలని వారు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో నిరుద్యోగ యువత గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి రుణాల మంజూరు కోసం ఎదురు చూస్తూ వున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అధికార దర్పం కోసమే పదవులు అనుభవించారే తప్పగడిచిన ఐదు సంవత్సరాలలో ఒక్క కార్పొరేషన్ ద్వారా యువతకు రుణాలు మంజూరు చేసింది లేదన్నారు.అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆన్లైన్లో బిసి,ఓబీసీ లకు కార్పొరేషన్ ద్వారా రుణాలను పొందాలని రాష్ట్ర ప్రభుత్వం తెలపగా చాలా మంది నిరుద్యోగ యువకులు బ్యాంక్ అనుసంధానంగా రుణాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికే రుణాల కోసం వేలల్లో దరఖాస్తులు చేసుకున్నారని వారు తెలిపారు. ప్రస్తుతం నోటిఫికేషన్లు లేవని ఉద్యోగాల భర్తీ ఇప్పటిలో లేవని కనీసం రుణాలు అయిన తీసుకొని చిన్నపాటి వ్యాపారాలు చేసుకోవడానికి యువతకు రుణాలు ఆర్థికంగా నిలదొక్కడానికేందుకు కాసింత ఉపయోగపడతాయని అన్నారు. అయితే రుణాల మంజూరులో రాజకీయ జోక్యం నివారించి నిజమైన లబ్ధిదారునికి మంజూరు చేయాలని రాజకీయపరంగా మంజూరు చేసిన ఎడల ఉపయోగకరం వుందని అర్హులు నష్టపోతారన్నారు.అధికారులు పారదర్శకంగా ఇంటర్వ్యూలు జరిపి అర్హులైన అందరికీ రుణాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. సమావేశంలో డివైఎఫ్ఐ మహిళాకన్వీనర్ సి గురుదేవి, కో కన్వీనర్ ఎస్కే ఫాతిమా, సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలికల వసతి గృహంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన భూమిరెడ్డి ఉమాదేవి

### టిడిపి హయాంలోనే విద్యా ప్రగతి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం, నల్లపురెడ్డి పల్లి గ్రామంలోని బి సి బాలికల పాఠశాలలో కాంపౌండ్ వాల్ మరియు నీటి బోర్‌కు శంకుస్థాపన చేసి పనులను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి ప్రారంభించారు. శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో పులివెందుల మండలం, నల్లపురెడ్డి గ్రామంలోని బి సి బాలికల వసతి గృహం మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. బీసీ బాలికల వసతి గృహం కాంపౌండ్ వాల్, నీటి బోర్ పంపు కు, టాయిలెట్స్ మరమ్మత్తుల కోసం, కిటికీ మెస్ ల కోసం, డోర్ రిపేర్ల కోసం, ఫ్యాన్లు, కాంపౌండ్ వాల్ చుట్టూ వీధి లైట్లు, చిన్న చిన్న మరమ్మత్తుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేటి చిత్రంలోని కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. హాస్టల్లో చదివే ప్రతి విద్యార్థి రక్షణ ఉపాధ్యాయులు సిబ్బంది బాధ్యత. మీ మీద నమ్మకంతో విద్యార్థుల తల్లితండ్రులు హాస్టల్స్ లలో వదులుతున్నారు. వారిని కంటికి రెప్పలా చూసుకోవలసిన బాధ్యత మీదని ఆమె పేర్కొన్నారు. భోజనం, త్రాగునీరు, వసతుల ఏర్పాట్లలో రాజీ పడొద్దని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. మీకు ఏ అవసరం వచ్చినా ఏం కావాలన్నా నాకు ఒక్క కాల్ చేస్తే మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని విద్యార్థులకు ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూటి రామాంజనేయులు , వార్డెన్ లింగాల సుజాత నాయకులు శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, మహేశ్వర్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, కందుకూరి మహేష్, వల్లెపు రమేష్, మేకల హరీష్, నల్లపురెడ్డి పల్లె టిడిపి నాయకులు మరియు అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గట్టుపల్లి చారిటబుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిరాశ్రయిల వసతి గృహానికి మంచినీటి వసతి



బద్వేలు, మేజర్‌న్యూస్ : బద్వేలులో బుధవారం గట్టుపల్లి చారిటబుల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గాంధీనగర్ తెలుగు గంగా కాలనీలో ఉన్న ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయానికి ఒక బోరు మోటర్ వేయించిన దాతలు, సంస్థ చైర్మన్ అయినటువంటి గట్టుపల్లి కొండారెడ్డి యుఎస్ఏ ఆధ్వర్యంలో వారి సంస్థ సభ్యు లందరూ కలిసి నేడు బోరును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి బద్వేల్ అర్బన్ సీఐ ఎం.రాజగోపాల్ హాజరై ఆశ్రయములో నిర్వహిస్తున్నటు వంటి వసతులు అన్నింటిని పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలోని అనేక కారణాలతోబాధలతో, నిరాశ్రయుల వసతి గృహం చేరినటువంటి వృద్ధులను చేరదీయడం. అభినందించదగ్గ విషయం అన్నారు. గట్టుపల్లి చారిటబుల్ ఫౌండేషన్ వారు నేడు లక్ష రూపాయలు ఖర్చు చేసి వసతి గృహానికి అవసరమైనటువంటి మంచినీటి సరఫరా కోసం, ఒక బోరు మోటర్‌ను వేయించి ప్రారంభించడం పట్ల వారిని అభినందించారు. అదేవిధంగా సహాయం చేసినటువంటి దాతలకు, ఆశ్రయం నిర్వాహకులైన పిడతల రవికుమార్ ఆధ్వర్యంలో, చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి , బద్వేల్ అర్బన్ సీఐ యం.రాజగోపాల్ చేతుల మీదుగా దాతలకు చిరు సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి చారిటబుల్ ఫౌండేషన్ సెక్రెటరీ గీతాల పెంచల్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు గీతాల వెంకటరత్నం రెడ్డి, కత్తెరపల్లి నాగార్జున రెడ్డి, మరియు రమణారెడ్డి, రవికుమార్ రెడ్డి, గీతల రామాంజనేయులు రెడ్డి, తిరువెంగళాపురం మాజీ సర్పంచ్ రఘురాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే కూటమి లక్ష్యం

### మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వ్యవసాయంతో పాటు పశు సంపద, పాల ఉత్పత్తులు పెంచే దిశగా రైతులను ప్రోత్సాహించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొందని మాజీ ఎమెల్సీ, టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ముసల్‌రెడ్డిగారి పల్లెలో రైతుల ం నూతనంగా నిర్మించిన మినీ గోకులం షేడ్లును మాజీ ఎమెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచించి ఉపాధి హామీ పథకం కింద గోకులం షెడ్లును నిర్మిస్తున్నట్లు చెప్పారు. విడతల వారిగా అర్హులైన వారందరికి గోకులం షేడ్లును అధికారులు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ఒక్కోక గోకులం షెడుకు రూ 2.30 లక్షల నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వాటిలో రైతు వాటా కింద 10 శాతం నిధులు వేసుకోవాలని చెప్పారు. పశు సంపద కోసం అర్థ ఎకరాలో గడ్డి పెంచుకొనేందుకు రైతులకు ప్రభుత్వం విత్తనాలు కూడ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గడ్డిని పెంచుకొనేందుకు ప్రభుత్వం ఖర్చు కూడ రైతులకు ఇస్తుందని చెప్పారు. రైతుల పట్ల నిబద్ధతతో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఉద్దేశంతో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. గోకులం షేడ్లును నిర్మించుకున్న రైతులకు బిల్లులు కూడ మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రతి నెల 30 నుండి 50 వరకు గోకులం షేడ్లును మంజూరు చేయడం జరుగుతుందని చెప్పారు. గోకులం షెడ్లు మంజూరు కాని వారు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఉపాధి పథకం కింద గోకులం షేడ్లును నిర్మిస్తున్నట్లు చెప్పారు. రైతు ప్రభుత్వంగా పాలన సాగుతున్నదని కాబట్టి రైతులు కూడ కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. వేంపల్లెలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండును కూడ త్వరలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేత ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే టిటిడి కళ్యాణ మండపాన్ని కూడ ప్రారంభించేందుకు పెండింగ్‌లో ఉన్న చిన్న, చిన్న పనులను కూడ పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. టిటిడిలో అసంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తన దృష్టికి కూడ వచ్చిందని అలాంటివి జరగకుండా పోలీసులు నిఘా పెట్టాలని కోరినట్లు చెప్పారు. టిటిడి కళ్యాణ మండపాన్ని కూడ ప్రారంభించి టిటిడి ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డితో పాటు పలువురు అధికారులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి మ్యాగీ




చాపాడు మేజర్‌న్యూస్ : పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం చాపాడు మండల పరిధిలోని ఎన్ఓబాయిపల్లె, అయ్యవారి పల్లె గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి మ్యాగీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు లందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్టరీ చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా రైతులందరికీ ఓ ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వడం జరుగుతుందని దీని ద్వారా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు మరియు ఇతర వ్యవసాయానికి సంబంధించిన సేవలను పొందడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందని తెలిపారు. భూ యజమానులు తప్పనిసరిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన పథకాలు పొందాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. వరి పొలాలను పరిశీలించి ఎరువులు తగు మోతాదు వరకే వాడుకోవాలని సూచించారు. పొలములో నీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ హెచ్. భార్గవి, రైతులు పాల్గొన్నారు.

# దళితులకు న్యాయం చేయండి



కడప, మేజర్‌న్యూస్ : పొలతల శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో ఉపాధిపొందుతున్న దళితులకు జరుగుతున్న అన్యాయంపై తగిన చర్యలు చేపట్టాలని బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య, బాధితుడు హరికృష్ణలు కోరారు. పెండ్లిమరి మండలం పొలతల పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పెండ్లిమరి మండలం గంగనపల్లె గ్రామానికి చెందినవారు మీడియాతో మాట్లాడుతూ తాము గడిచిన 30 ఏళ్లుగా దేవస్థానంలో గత పది సంవత్సరాల నుండి గతంలో ఏ అధికారి తమ పట్ల అమర్యాదగా ప్రవర్తించలేదన్నారు. కొన్నేళ్లుగా అక్కడ షాపును నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. ఇటీవల పూజా సామాగ్రి కొనుగోలుకు సంబంధించి టెండర్లు వేశారని, అందులో తనను పాల్గొనకుండా అక్కడి అధికారి అడ్డుతగిలారని తెలిపారు. అలాగే దళితులమైన మమ్మలను షాపును పెట్టుకొని ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఆ షాపు వల్లనే జీవనో పదన్నారు. లేనియెడల మేము మా పిల్లలు రోడ్డును పడతామని ఆవేదన వ్యక్తం చేశారు కొన్నేళ్లుగా తాను నిర్వహిస్తున్న షాపును తొలగించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాగా పుణ్యక్షేత్రం ప్రాంగణంలో ఇతరులు నిబంధనలకు విరుద్ధంగా పలు షాపులు నిర్వహిస్తున్నారని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. కేవలం దళితులపైనే కక్ష్య కట్టి అక్కడ ఉండకుండా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఆలయ పవిత్రతను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయ రాణి, జిల్లాఅధ్యక్షులు ప్రేమ్‌కుమార్, అంజనమ్మలు పాల్గొన్నారు.

# శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అన్నదానం



లింగాల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని చిన్న రంగాపురం సమీపంలో ఉన్న శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో కొమెర పెద్ద కుళ్లాయప్ప 9వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు ఆయన భార్య వెంకట లక్ష్మమ్మ, కుమారులు కొమెర వెంకట కుళ్లాయప్ప, హరినాథ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందం ఇచ్చిందని, ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమాలు చేసి మానవత్వాన్ని చాటుకోవాలన్నారు. ప్రతి ఇంటిలో జరిగే శుభాకాంక్షలు ఈ విధంగా వృద్ధాశ్రమంలో నిర్వహించడంతో మానవత విలువ పెరుగుతాయని మంచి తృప్తి సంతోషం కలిగిస్తాయని తెలిపారు ముమ్మందు ఆశ్రమం కు మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు సేవ చేయడమే లక్ష్యంగా తమ వంతు ఈ చిన్న సహాయంగా మానవత్వంతో ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని దేవుడు సహకరిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోడళ్ళు శిరీష , లక్ష్మీదేవి మనమరాలు, మనమల్లు తదితరులు పాల్గొన్నారు.

# భూమి సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీలను వేగంగా పరిష్కరించాలి

### క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హత మేరకు భూవివాదాలను నాణ్యతగా పరిష్కరించాలి

### ప్రజలకు న్యాయం జరగాలి - మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

కురబలకోట, మేజర్‌న్యూస్ : భూమి సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హత మేరకు వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం కురబలకోట తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 6 నుంచి జనవరి 8 వరకు మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆంఏలతో సమీక్షించారు. ఇందులో భాగంగా.. భూమి సమస్యలపై సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని తాసిల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించగా... మండలంలో మొత్తంగా భూమి సమస్యలపై 541 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 281 పరిష్కరించామని, ఇంకను 260 పెండింగ్ ఉన్నట్లు తహసీల్దార్ తపస్విని కలెక్టరుకు వివరించారు. అంశం వారీగా అర్జీలు పెండింగ్ ఉండడానికి గల కారణాలను విఆర్ఓ, విఆర్ఏ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలను నాణ్యతగా పరిష్కరించడమే అధికారుల లక్ష్యం కావాలి. ఇంకను పెండింగ్ ఉన్న వాటిని అంశం వారీగా ఎస్ఎల్ఏ పరిధిలోగా పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలలో మ్యూటేషన్స్, అసైన్మెంట్, ఆర్ఓఆర్, భూసేకరణ, దారి సమస్యలు, ఫౌతి కేసులు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు, డిస్ప్యూట్స్, సివిల్



కేసులు తదితరాలను సమీక్షించి... తీసుకోవల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయికి వెళ్తే భూసేకరణ, దారి సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. 3 రోజుల్లో దారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అర్హులకు ఖచ్చితంగా న్యాయం జరగాలి. అర్జీల పరిష్కారంలో నాణ్యత, వేగం రెండూ ముఖ్యం. పరిష్కరించలేని అర్జీలకు వాస్తవ కారణాలతో స్పష్టమైన నివేదిక రూపొందించి అర్జీలను పరిష్కరించాలని చెప్పారు. మండలంలో ప్రభుత్వ భూములను ఎక్కడైనా ఆక్రమణ జరిగినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ భూములకు వాటికి రక్షణ కల్పించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదగాలి

### ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.బాబు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : కడప జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సిద్దవటం పి.ఎస్ పరిధి టక్కోలు గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఒంటిమిట్ట సి.ఐ టి.బాబు విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని ఒంటిమిట్ట సి.ఐ టి.బాబు సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఒంటిమిట్ట సి.ఐ టి.బాబు తెలియజేశారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వెంకటరమణని రథోత్సవం

### గోవింద నామస్మరణతో మారుమోగిన పురవీధులు - ప్రత్యేక పూజలు అందుకున్న పుర ప్రముఖులు





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో మాఘమాస బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో భాగంగా బుధవారం కన్నుల పండుగగా వెంకటరమణని రథోత్సవం ప్రారంభంకాగా పుర వీధుల గుండా గోవింద నామస్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ మరియు ఇతర వైకాపా నాయకులు ముఖ్య అతిథులుగా హాజరైన వారికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానాన్ని పలికి దుశ్శాలువతో సత్కరించి ఆలయ ప్రధాన అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకటరమణని ఆశీస్సులు అందించారు. అనంతరం వెంకటరమణ రథోత్సవంలో ఆలయ నిర్వహకులు పట్టణ ప్రజలు తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి రథోత్సవాన్ని పురవీధుల గుండా గోవింద నామస్మరణ చేస్తూ గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ప్రతి ఇంటి నుండి కాయ కర్పూరాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సిబ్బంది పులివెందుల పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వద్దిరాలలో శ్రీ శ్రీ శ్రీ సుంకులాంబ దేవస్థానం నందు వేలం పాట

జమ్మలమడుగు, మేజర్ న్యూస్ (మైలవరం): మైలవరం మండలం వద్దిరాల గ్రామం శ్రీ సుంకులాంబ పరంజ్యోతి దేవత దేవస్థానం నందు కొబ్బరికాయలను విక్రయించుకొను, హక్కునకు, భక్తుల నుండి వచ్చు తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కుకు గాను గురువారం ఉదయం 11 గంటలకు సదరు దేవస్థానం నందు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించబడును అని దేవదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి ఆర్. విశ్వనాథరెడ్డి, లక్ష్మయ్య, ఓ ప్రకటనలో తెలిపారు.వేలము పాటలో పాల్గొను ప్రతి పాట దారుడు తలనీలాలు సేకరించుకొను హక్కునకు రూ. 10,000 లు, టెంకాయలు విక్రయించుకొను హక్కునకు రూ. 10,000 ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెనని, వేలంపాట ముగిసిన వెంటనే హెచ్చు పాటాదారుని ధరావతు తప్ప మిగతా వారి ధరావత్తు వాపసు చేయబడును. వేలంపాట ముగిసిన వెంటనే హెచ్చు పటాదారుడు పూర్తి మొత్తము చెల్లించి రసీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల హెచ్చు పాటాదారుడు చెల్లించిన డిపాజిట్ దేవస్థాన ఖాతా యందు జమ చేసుకొని తిరిగి వేలంపాట నిర్వహించబడును. ఈ వేలంపాట దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి వేలంపాటలు జరపబడును. టెంకాయలు విక్రయించుకొను హక్కునకు మరియు తలనీలాలు సేకరించుకొను హక్కును 1-3-2025వ తేది నుండి 28-2-2026 వరకు టెంకాయలు అమ్ముకునే హక్కు కలిగి యుండును. సదరు వేలం పాటను ఎటువంటి కారణములు తెలపకనె నిలుపుదల చేయుటకు లేదా వాయిదా వేయుటకు ఆలయ కార్య నిర్వహణ అధికారి వారికి పూర్తి అధికారం కలదు. టెంకాయ,అగరబత్తి, తాంబూలం కలిపి రూ, 40-00 లకు మించి అమ్మ రాదు. టెంకాయ పెద్దదిగా ఉండవలెను. దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి నిబంధనలను ఉల్లంఘించిన హెచ్చు పాటధారుని పై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని కార్యనిర్వాహన అధికారి ఆర్. విశ్వనాథరెడ్డి తెలిపారు.



# రగులుతున్న రేషన్ రగడ



ఖాజీపేట మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని వైఎస్ఆర్సీపీ జిల్లా జనరల్ సెక్రెటరీ పీ.వీ రాఘవ రెడ్డి స్వగృహం లో బుధవారం రోజున విలేఖరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రాఘవ రెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజీపేట వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు సంయుక్తంగా మాట్లాడు తూ మంగళవారం రోజున టిటిడి నాయకులు మాట్లాడుతూ మేము రేషన్ షాపు డీలర్లు 2కేజీ లు తక్కువ ఇస్తున్నారని తాసిల్దార్ కు సమస్యను వినతి పత్రం ద్వారా విన్నవించామని రేషన్ షాపులో రెండు కేజీలు తక్కువ ఇస్తున్నది ఎంక్వయిరీ చేసి న్యాయం చేయమని తాసిల్దార్ ను మేము కోరమన్నారు దానికి తాసిల్దార్ ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులకు సక్రమంగా రేషన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం ఇవ్వడం జరిగిందన్నారు. కానీ నిన్న మంగళవారం రోజున కొంతమంది టిడిపి నాయకులు ప్రెస్ మీట్ ఇస్తూ వైసిపి వాళ్ళు బ్యాక్ లాగ్ ఇచ్చినారు అందుకు మేము రెండు కేజీలు తక్కువ ఇస్తున్నామని వారి నోటి గుండా వారు ఒప్పుకోవడం జరిగిందని. మేము అడిగింది రెండు కేజీలు తక్కువ ఇస్తున్నారు దాని సమాధానం చెప్పాల్సింది పోయి బ్యాక్ లాగ్ అని చెప్పినారు అందుకు ఎవరైతే మాట్లాడారో అదే రావులపల్లె నుంచి మేము టిడిపి గవర్నమెంట్ వచ్చినప్పుడు మా డీలర్ ఎటువంటి బ్యాక్ లాక్ లేకుండా ఇవ్వడం జరిగింది దానికి సంబంధించిన ఆధారాలు కూడా విలేకరులకు చూపించడం జరిగింది. గత నెలలో అదే రావులపల్లి నుంచి 26 క్వింటాళ్ల 82 కేజీలు బ్యాక్లాగ్ చూపించడం జరిగిందని. ఇది మీ గవర్నమెంట్ వచ్చిన తర్వాత జనవరి నెలలో బ్యాక్లాగ్. దాంతోపాటు లబ్ధిదారులకు జొన్నలు ఇస్తున్నారన్నారు అవి ఎందుకు పనికిరాకుండా పురుగు పట్టి పశువులుకూడా తినని విధంగా ఉన్నాయని.మీరు నిజాయితీ గురించి మాట్లాడితే ఎట్లుంటది అండి. అదేవిధంగా ఎవడైతే మాట్లాడారో వారి చిన్నాయన గారు నాగ నాగేశ్వర్ స్వామి కొండ కింద 493 సర్వే నెంబర్ లో ఏడు ఎకరాల 30 సెంట్లు దేవుని భూమి చేసుకుంటూ ఇంతవరకు కనీసం దేవునికి చెటాకుగింజలు కూడా ఇవ్వకుండా మీరు ప్రతివతలుగా మాట్లాడితే ఎలా ఉంటుందన్నారు ఇప్పుడైనా మేము కచ్చితంగా దేవుని సొమ్ము వాడుకోకుండా దేవునికి ఇచ్చినమని మీరు నమ్ముకున్న నాగేశ్వర స్వామి దగ్గరికి వచ్చి ప్రమాణం చేయగలరా అని వారు విమర్శించారు . ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ పీవీ రాఘవరెడ్డి ఆర్గనైజేషన్ సెక్రటరీ ముత్తూరు వెంకటసుబ్బయ్య మండల అధ్యక్షులు డి మురళీమోహన్ రెడ్డి సర్పంచులు కూనవారిపల్లి భూమన్ సుబ్బారెడ్డి దుంపలగట్టు రామకృష్ణారెడ్డి పత్తూరు ఎంపీటీసీ డి రాముడు దుంపలగట్టు వెంకటరామిరెడ్డి ఏటూరు అంబటి శివారెడ్డి పత్తూరు ఎంవి రమణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య కొండ లో నాసిరకం పనులపై ఉపేక్షించేది లేదు

దాసరిపల్లి జయచంద్రారెడ్డి



మల్లయ్య కొండ పై అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జయచంద్రా రెడ్డి

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మల్లయ్య కొండ లో గత పాలకులు చేపట్టిన పలు అభివృద్ధి పనులు నాసిరకంగా ఉన్నాయని వాటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి రికవరీ చేపట్టే విధంగా చర్యలు చేపడతామని తంబళ్లపల్లి ఇంచార్జ్ టిడిపి ఇన్చార్జ్ జయచంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన కాలినడకన గత పాలకులు చేపట్టిన గెస్ట్ హౌస్ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయని విమ ర్శించారు. దైవ సన్నిధిలో చేపట్టిన పనులలో సైతం ఇంతగా దిగజారడం సిగ్గుచేట న్నారు. నేడు మంజూరైన మరుగుదొడ్లు, ఇతర అభివృద్ధి పనులు నాణ్యత లోపించకుండా నిర్మాణాలు జరిగే విధంగా చూడాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మహాశివరాత్రి పర్వదినాన హాజరయ్యే లక్షలాది భక్తులకు తాగునీటి సౌకర్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆర్డబ్ల్యూఎస్ డి ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఎఈ వినోద్ కుమార్,మాధవ రెడ్డిలకు సూచనలు ఇచ్చారు. కొండపై భక్తుల సౌకర్యాల ఏర్పాటులో స్వచ్ఛందంగా సహకరించాలని నాయకులు ఉత్తమ రెడ్డి, బేరి శ్రీనివాసులు,రెడ్డప్పరెడ్డి,ఆనంద్‌నాయుడుసోముశేఖర్ లకు సూచించారు.

# సకాలంలో పన్నులు చెల్లించి మునిసిపాలిటి అభివృద్ధికి సహకరించండి

- పట్టణ ప్రజలకు కమిషనర్ కె.ప్రమీల విజ్ఞప్తి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : పన్నులు సకాలంలో చెల్లించి మునిసిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని పట్టణ ప్రజలకు కమిషనర్ కె.ప్రమీల విజ్ఞప్తి చేశారు.బుధవారం పట్టణంలో పన్నులు చెల్లింపులపై ఆర్.ఐ శ్రీనివాసులు,సిబ్బందితోకలిసిఅవగాహనకల్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూదుకాణ దారులు,ప్రజలుఇంటిపన్నులను యధా విధిగా చెల్లించాలన్నారు.లేనియెడల జరిమానాలు విధిస్తామన్నారు. గత కొన్ని సంవత్సరాలుగాబకాయిలు పడ్డవారు ఒకేసారి పన్ను చెల్లిస్తే రాయితీ ఇస్తామన్నారు.ఇప్పటికేపన్ను చెల్లింపులపై పట్టణ ప్రజలకు పలుమార్లు అవగాహనకల్పించామన్నారు.దీనినిదృష్టిలోఉంచుకొనిపన్ను బకాయిలు ఉన్నదుకాణదారులు,ఇంటియజమానులుసత్వరమేపన్నులు చెల్లించాలని కోరారు

# ఘనంగా అశ్వర్థ నారాయణ స్వామి కళ్యాణం





**సిద్ధవటం మేజర్‌న్యూస్ :**
మండలంలోని శివుని పల్లె గ్రామం సమీపాన వెలసిన కాశిరెడ్డి నాయన స్వామి23వ ఆరాధన మహోత్సవాల సంద ర్భంగా బుధవారం ఉదయం 10 గంటలకు అశ్వర్థ నారాయణస్వామి కళ్యాణం వైభవంగా జరిగింది ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం అనంతరం బండలాగుడు పోటీలు జరుగుతాయని అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి దాత లచే బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ కార్యక్ర మాన్ని జయప్రదం చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకోవాలని అన్నారు.

# ఏపి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం

- ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి వ్యాఖ్యలు అవాస్తవం - భాజపా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి లోకేష్




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :**
మదనపల్లి మెడికల్ కళాశాల,రైల్వే జోన్,పోలవరం ప్రాజెక్టు,జల జీవన్ మిషన్లపై రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆరోపణల్లో ఎంత మాత్రం నిజం లేదని బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ ఆరోపించారు.బుధవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష వైకాపా అవినీతి అరాచక పాలన సాగించిందని ధ్వజమెత్తారు.రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బడ్జెట్ ప్రసంగంలో లేవనెత్తిన అంశాలపై విమర్శలను ఖండించారు.కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజానీకానికి,పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు అందించే విధంగా ముందుకు సాగుతోందన్నారు.ఇందులో భాగంగానే బడ్జెట్ ప్రసంగంలో మెడికల్ సీట్లు పెంచుతున్న విషయాన్ని కేంద్రంస్పష్టంచేసిందని తెలిపారు.మదనపల్లి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేస్తున్నారని ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు.గత వైసిపి పాలనలోఆరోగ్యశాఖఅభివృద్ధికి దూరమై పరికరాల లేమి,డాక్టర్లు కొరతతో కుంటుపడిం దన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలను తీసుకొచ్చామని చెబుతున్న అమలు చేయడానికి నిధులు కేటాయించిన పరిస్థితి ఎక్కడ లేదన్నారు .మదనపల్లెలో 2021 జూన్ 1వ తేదీన 475 కోట్ల అంచనాతో కళాశాల నిర్మాణానికి భూమి పూజ చేసి 30 నెలల్లో కళాశాలను ప్రారంభిస్తున్నా మని ప్రకటించిన నిధులు మాత్రం కేటాయించిన పరిస్థితి ఎక్కడా లేదన్నారు.అంతే కాకుండా నాసిరకం పనులు,నాణ్యత లోపం కళాశాల నిర్మా ణానికి శాపమని విమర్శించారు.ఈ నేపథ్యంలో మదనపల్లి మెడికల్ కళాశాలను పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ పద్ధతిలో పూర్తిచేయడానికి కేంద్రం ఆలోచించిందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలోరాష్ట్ర వైద్యశాఖ మంత్రి కేంద్ర మంత్రులతో సంప్రదించి నిధులు రాబట్టి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారని స్పష్టం చేశారు.అయితే ఉద్దేశపూర్వకంగానే ప్రతిపక్షం బురదజల్లే ప్రయత్నం చేస్తోందని నిప్పులు చెరిగారు.2019లోనే కేంద్ర ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయితో నీళ్లు ఇవ్వడానికి పథకం ప్రారంబించి రాష్ట్రానికి 340 కోట్లు పనులకు అనుమతించిన ఆ నిధులు ఖర్చు చేసిన పాపాన పోలేదని దుయ్య బట్టారు.అందులో 25శాతం కంటే లోబడి ఖర్చు చేసిన పనులు 36 కోట్లు అయితే టెండర్లు కూడా పిలవ కుండానే రద్దయిన పనులు 300 కోట్లు పైనున్నాయన్నారు. రాయలసీమ ప్రజల చిరకాల స్వప్నం కడప - బెంగళూరు రైల్వే మార్గాన్ని స్వర్గీయ వైయస్సార్ 50 : 50 నిష్పత్తిలో ప్రాజెక్టును తెస్తే దాన్ని మాకు అవసరం లేదని రద్దు చేసిన చరిత్ర వైకాపాదని మండిపడ్డారు.మరోవైపు ఎంపీ బడ్జెట్ సమావేశాల్లో రైల్వేలో రాష్ట్రం నష్టపో తోందని విమర్శించడాన్ని తప్పుపట్టారు. పోలవరం ప్రాజెక్టు విషయంలోనూ వైకాపా ప్రభుత్వం 2019లో రివర్స్ టెండరింగ్ ద్వారా నిధులను మిగిల్చి ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామని చెప్పి డయా ఫ్రమ్ వాల్ డామేజ్‌తో 2022 నుంచి 24 వరకు అసంపూర్తిగానే వదిలేసిం దన్నారు.దీంతో కేంద్ర ప్రభుత్వం దయా ఫ్రమ్ వాల్ పూర్తి చేయడానికిగాను 990 కోట్లు విడుదల చేసిందని వివరించారు.2026 కల్లా పోలవరం ప్రాజెక్టునుపూర్తిచేసి రాష్ట్రానికి అంకితం చేసేందుకు పనులు ప్రారంభించడం జరిగిందని గుర్తుచేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వంపైప్రతిపక్షవైకాపాబురదజల్లే కార్యక్రమా లను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిఆకుల కృష్ణమూర్తి,బీజేవైఎం రాష్ట్ర నాయ కులు బండి ఆనంద్,పట్టణ అధ్యక్షులు బర్నేపల్లిరవికుమార్,పిల్లస్వామినాయక్,పూల నాగరాజు, మఠం కిరణ్ కుమార్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సత్యనారాయణస్వామి వ్రతము







**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు ఆర్యవైశ్య నూట ఇబ్బంద్రు నగరం ప్రజలు మాఘ శుద్ధ పౌర్ణమి రోజున " సామూహిక రమాదేవి సమేత సత్యనారాయణ స్వామి వ్రతము ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సమాజం నందు ఉదయం 9:30 నిమిలకు సత్యనారాయణ స్వామి వ్రతము మొదలై మధ్యాహ్నం ముగిసిన అనంతరము మధ్యాహ్నము 1 గంటకు ఆర్యవైశ్యలకు సమారాధన ఏర్పాటు చేయడమైనది. ఆ తర్వాత ఈ కార్యక్రమానికి విచ్చేసి రమాదేవి సమేత సత్యనారాయణ స్వామి కృపాకటాక్షాలు అందరికీ ఉండాలని ఆర్యవైశ్య సంఘం, అధ్యక్షుడు గునిశెట్టి రమేష్ తెలిపారు అనంతరం ఈ కార్యక్రమంలో కలపాటి శ్రీధర్, చలపాటి హరినాథ్, కలవ మురళి, గునిశెట్టి సత్యమూర్తి, అమర మధుబాబు మొదలగు వారు కమిటీ సభ్యులు కూడా పాల్గొనడం జరిగినది.

# క్షీరచంద్ర దర్శనం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం,దేవస్థానం భక్తులు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :**
రైల్వేకోడూరు స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు మాఘ పౌర్ణమి సందర్భంగా రమాదేవి సమేత సత్యనారాయణ వ్రతం" సందర్భంగా సాయంత్రం 6:00 గంటలకు "క్షీర చంద్ర" దర్శనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం దేవస్థానం, మహిళా మండలి , యువజన సంఘం, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగినదని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు వాకచర్ల అనురాధ తెలిపారు.



# గ్యాస్ బిల్లుల స్కాంపై సమగ్ర విచారణ జరిపించాలి

**రాయచోటిరూరల్, మేజర్‌న్యూస్ :**
అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల యందు గ్యాస్ బిల్లుల స్కాం పై రాష్ట్రస్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులు అయిన జిల్లా అధికారులను విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఏ ఐ ఎస్ఏ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలలో అనేక అవకతవకలు అక్రమాలు జరుగుతున్నాయని వారు తెలియజేశారు. డైట్ బిల్లులకి రాష్ట్ర ప్రభుత్వం ఒక విద్యార్థికి 1400 రూపాయల చొప్పున చెల్లిస్తూ ఉంటే బయట మార్కెట్లో ఉన్న డబ్బులకంటే అధికంగా ఒక సిలిండర్‌కి 218 రూపాయలు రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీకి చెల్లించి గ్యాస్ కొనుగోలు చేయడం జరుగుతోందని అంటే ఒక విద్యార్థికి డైట్ బిల్లు ఒకనెల మొత్తానికి 1182 రూపాయలు ఏ విధంగా సరిపోతుందని వారు ప్రశ్నించారు. విద్యార్థినీ విద్యార్థుల పొట్ట గొట్టి అక్రమాస్తులు కూడబెట్టే తప్పుడు అధికారులపై రాష్ట్రస్థాయి అధికారులు వెంటనే స్పందించి కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపి ఇలా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ప్రభుత్వ ఖజానాను లూటీ చేస్తున్న తప్పుడు అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించి నీతి నిజాయితీగా విద్యార్థిని విద్యార్థుల సంరక్షణకు పాటుపడే అధికారులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అరవింద్ వెంకటరమణ,గణేష్ నాయక్,వేణు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య పై అవగాహన



కలసపాడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చెన్ను పల్లె రైతు భరోసా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. ఉంటుంది. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది. భూ ఆధారిత పథకాలైన పెట్టుబడి సాయం. తదితర పథకాలు నేరుగా పొందే రైతులకు కలుగుతుంది. సత్వర పరిహారం అందుటకు ఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు. నమోదు విధానం రైతులు వారి ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్, భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవా సిబ్బందిని కలిసి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. అని మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కుమార్ రైతులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

### జమ్మలమడుగు జనసేన కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేగానికి అన్ని రకాలుగా కృషి చేస్తానని జమ్మలమడుగు నియోజకవర్గ జనసేన పార్టీ కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున పేర్కొన్నారు. మంగళవారం అసెంబ్లీలో రైల్వే కోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్పు బొలిశెట్టి శ్రీనివాస్ నరసాపురం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్పు బొమ్మిడి నాయకర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి మరియు అభివృద్ధి పనుల నిర్వహణపై చరచర్చించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నియోజకవర్గంలో ప్రజలకు, సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు జనసేన నాయకులు కార్యకర్తలు జనసైనికులు ప్రతి ఒక్కరూ కృషి చేస్తారని ఈ సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు.

## వ్యవసాయ శాఖ నమోదు చేసే గుర్తింపు సంఖ్య అవసరం



వేంపల్లె మేజర్ న్యూస్:ప్రతి రైతుకు వ్యవసాయ శాఖ నమోదు చేసే 14 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య చాలా అవసరం అని మండల వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు, కార్యక్రమాలు, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఎరువుల రాయితీలు, పెట్టుబడి రాయితీలు, పంటల బీమా, సున్నా వడ్డీ, అవసరమైన పంట రుణాలు పొందుటకు పంట ఉత్పత్తులను అమ్ముటకు ఈ గుర్తింపు సంఖ్య ఎంతో అవసరం అన్నారు. కావున ప్రతి రైతు సోదరులు మీ దగ్గరలో ఉన్న రైతు సేవ కేంద్రం దగ్గరకు వెళ్లి గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని కోరారు. గుర్తింపు సంఖ్యకు కొరకు రైతు వన్ బి నకలు, ఆధార్ కార్డ్, ఆధార్ కార్డుకి అనుసంధానమైన మొబైల్ ఫోను కచ్చితంగా తీసుకొని పోవాలని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ఈనెల 10వ తేదీన యోగివేమన యూనివర్సిటీ వారు విడుదల చేసినటువంటి పరీక్ష ఫలితాలలో జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ ఎకనామిక్స్ ఆనర్స్ విద్యార్థులు సాధించిన విజయ బేరి యోగివేమన యూనివర్సిటీ పరీక్ష ఫలితాలలో మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి యూనివర్సిటీ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించడం జరిగినది. మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో పి లక్ష్మీదేవి 10 జిపిఏ, బి రాజకులాయమ్మ 9.50 జిపిఏ ఫలితాలను సాధించి యూనివర్సిటీ స్థాయిలో మొదటి, రెండవ స్థానంలో నిలవడం జరిగినది. మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ఏ.మాధవి 10 జిపిఏ పాయింట్లు, ఎన్ ప్రమీల 9.80 జిపిఏ, కే.హారిక 9.80, సి.చందు 9.80, ఎస్.ప్యారా చాందిని 9.60, కే.సౌజన్య 9.60 , బి.గౌరీ మోహన్ 9.60 ఫలితాలను సాధించి యూనివర్సిటీ స్థాయిలో వరుస ర్యాంకులు సాధించడం జరిగినది. ఐదవ సెమిస్టర్ ఫలితాలలో పి.ప్రియాంక 8.78 జిపిఏ, డి.మనీషా 8.65 , యు.వెంకట మాధవ 8.33, ఎస్.అబ్దుల్ కలాం 8.20, వెంకట పార్థసారథి 8.22, ఫలితాలను సాధించి 100శాతం ఉత్తీర్ణత సాధించినటువంటి ఏకైక కళాశాల జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ మంచి ఫలితాలను సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏసిఆర్ దివాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఎస్సీ సంజీవరెడ్డి, ఆర్థిక శాస్త్ర అధ్యాపకుడు ఎం.సుధీర్ రెడ్డి ,రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు సి.రమణారెడ్డి, ఇంగ్లీష్ అధ్యాపకుడు అయినటువంటి నాగేంద్ర కామర్స్ అధ్యాపకుడు శివరామకృష్ణ ,గణిత శాస్త్ర అధ్యాపకుడు ఏ వెంకటేశ్వర్లు, హిస్టరీ అధ్యాపకుడు హాజీవలి, కళాశాల పిడి షఫీ విద్యార్థులకు అభినందనలు తెలపడం జరిగినది.

## పవన్ కళ్యాణ్ పుణ్య క్షేత్రాల సందర్శన దిగ్విజయంగా జరగాలి

### జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్



వేంపల్లి, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఎన్డీయే కూటమి ప్రభుత్వ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12,13,14 తేదీల్లో పర్యటించి ఆ ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను సందర్శించడం జరిగుతుందని చెప్పారు. ఈ మూడు రోజుల పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకొని రావాలని దాసరి రవిశంకర్ ఆకాంక్షించారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ వెన్నుముకలో విప్ లాష్ గాయంతో బాధపడుతున్నా నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించాల్సిన మొక్కుబడులను తీర్చుకోవడానికి ఆరోగ్యం సహకరించక పోయినా ఆలయాలను దర్శించుకోవాలనే సంకల్పంతో వెళుతున్నారని చెప్పారు. అంతేకాకుండా సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దక్షిణ ప్రాంతాల్లో ఉన్న ప్రముఖ ఆలయా లు, పుణ్య క్షేత్రాలు దర్శించుకో నున్నారనితెలిపారు. కావున జనసేన కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు పవన్ కళ్యాణ్ పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకొనేందుకు అందరూ ప్రత్యేక పూజలు చేయాలని రవిశంకర్ కోరారు.

## ప్రజలను బాదడం లో వైకాపా, టిడిపి దొందూ దొందే

### మందు బాబులను కూడా వదల లేదు. డాక్టర్ తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: ధరలు, చార్జీలు,పన్నులు పెంచి ప్రజలను బాదడం లో,వైకాపా, టిడిపి దొందూ దొందే అన్నారు మాజీ రాజ్య సభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి.జగన్ ప్రభుత్వం 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి విద్యుత్ వినియోగదారుల పై దాదాపు 25,000 కోట్ల రూపాయల అదనపు భారం మోపిందనీ 2 సార్లు ఆర్టీసి చార్జీలు పెంచి దాదాపు 900 కోట్ల అదనపు భారం ప్రయాణికులపై మోపిందన్నారు. పెట్రోల్, డీజల్ పై అదనపు వ్యాట్, రోడ్డు సెస్ విధించి దాదాపు రు 80,000 కోట్ల అదనపు భారం మోపిందనీ. చెత్త పన్ను , ఇసుక ధర,మద్యం ధరలు,ఆస్తి పన్ను పెంచిందన్నారు. జగన్ ప్రభుత్వం దాదాపు 2 లక్షల 40 వేల కోట్ల అదనపు భారం ప్రజలపై మోపిందన్నారు. మేము అధికారంలోకి వస్తె అదనపు భారం మోపం. ఇంకా తగ్గిస్తాం అని టిడిపి కూటమి ఎన్నికల ముందు,ఎన్నికల సందర్భంగా చెప్పిందనీ. ప్రజలు నమ్మి ఓట్లు వేశారు. కూటమి అధికారంలోకి వచ్చింది. 8 నెలలయింది. బాదుడు కార్యక్రమం ప్రారంభించింది. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15,485 కోట్ల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల పై మోపింది. గ్రామాలు, పట్టణాలు, నగరాలలో భూములు,స్థలాలు నిర్మాణాలపై ,రేకుల షెడ్లు,మట్టి ఇళ్లపై కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు 20 శాతం పెంచింది. ఇటీవలనే మద్యం ధరలు సీసా పై రు 10 పెంచింది. త్వరలో యూజర్ చార్జీలు వేయబోతోంది. జీఎస్టీ పై 1శాతం వరద సెస్ వేయబోతొంది. బాదుడు కార్యక్రమం తప్పదని ముఖ్య మంత్రి చెప్పారు. ఇది నమ్మించి మోసగించడమే. మాట తప్పడమే .ఈ విషయమై కూటమి ప్రభుత్వం పునరాలోచించాలన్నారు.

## నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహారిస్తే చర్యలు తప్పవు

### ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



కడప, మేజర్‌న్యూస్ : పొలతల దేవస్థానంలోషాపుల వేలంలో వేరే వారికి దక్కిందని వారికి స్థలాన్ని అప్పగించాలని పెండ్లిమర్రి మండలం గంగనపల్లికి చెందిన కృష్ణ దౌర్జనానికి దిగి బొ ది రిం ప్ర ల క ు దిగుతున్నారని ఈఓ కృష్ణ నాయక్ తెలిపారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆలయంలో గతంలో పటాలు షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే ఈ సంవత్సరం నిర్వహించిన వేలం పాటలో వేరే వాళ్ళు పాట దక్కించు కున్నారన్నారు. నిబంధనల మేరకు ఖాళీ చేయాల్సిన కృష్ణ ఖాళీ చేయ కుండా రాజకీయాలు పులిమి నేను షాపు తొలగించనని, ఏమన్నా అంటే నేను గిరిజనుడను అం టూ బెదిరింపులకు దిగుతున్నారన్నారు. మేము నిబంధనలు మేరకు విధులు నిర్వహిస్తున్నామన్నారు. మాకు ఎవరిపై చిన్న చూపు లేదన్నారు.

## ఐకమత్యంతోనే యూనియన్ సమస్యలు పరిష్కారం

### రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ బాబు



పులివెందుల రూరల్, మేజర్ న్యూస్ : ఐకమత్యంతోనే యూనియన్ సమస్యలను పరిష్కరిష్కరించుకుందామని రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ బాబు అన్నారు. ఏపీ ఈ ఈ యు 1104 యూనియన్ 70 సంవత్సరాలు ఆవిష్కరణ ముగించుకొని 76వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా డివిజన్ కార్యాలయంలోని కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ బాబు మాట్లాడుతూ 1104 యూనియన్ నాయకుల తమ సమస్యలను రీజినల్ రీజినల్ కమాన్డేడ్ బిడి దగ్గరికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం పులివెందుల డివిజన్ అధ్యక్షతన వహించిన పుల్లయ్య డివిజన్ ప్రెసిడెంట్ తో పాటు రిటైర్డ్ అయిన విద్యుత్ కార్మిక సోదరులు ఎంప్లాయిస్ తో కలిసి ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్మికుల సమస్యల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సలీం డివిజన్ సెక్రెటరీ సుదర్శన్ అడిషనల్ సెక్రటరీ వేణుగోపాల్ డివిజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమచంద్ర ట్రెజరర్ వెంకటరత్నం లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి ఉత్సవాలను... విజయవంతం చేయండి

**అధికారులకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు**

**అధికారులు, ఆలయ చైర్మన్ల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు**






కడప, మేజర్‌న్యూస్ : శైవ భక్తులకు అత్యంత భక్తి ప్రాధాన్యమైన మహాశివరాత్రి పర్వదిన మహెూత్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించి.. ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు.. జిల్లాలోని అన్ని ప్రముఖ శైవక్షేత్రాల్లో మహాశివ రాత్రి ఉత్సవ నిర్వహణ ఏర్పాట్లపై.. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏఎస్పీ ప్రకాష్ బాబు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ మల్లికార్జున ప్రసాద్ లతో కలిసి.. దేవాదాయ శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ప్రధానంగా పెండ్లిమర్రి మండలంలోని పొలతల శ్రీ మల్లీశ్వర స్వామి దేవస్థానం, సిద్దవటం మండలం వొంతాటిపల్లిలోని శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, బ్రహ్మంగారిమఠం మండలంలోని కందిమల్లయ్య పల్లిలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం శ్రీ ఈశ్వరి దేవి మఠం ప్రొద్దుటూరు మండలం లోని శ్రీ అగస్తేశ్వర స్వామి దేవాలయం, గోపవరం మండలం లోని ఓబులం గ్రామపరిధిలో శ్రీ మల్లెం కొండేశ్వరస్వామి దేవాలయం, చాపాడు మండలం అల్లాడిపల్లిలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం, బద్వేలు మండలం లంకమల్ల గ్రామంలోని శ్రీ లంకమల్లేశ్వర స్వామి దేవాలయం లోని శ్రీ గుండాల ఈశ్వర స్వామి దేవాలయం, మైలవరం మండలంలోని అగస్తికోన లోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయం, జమ్మల మడుగు మండలంలోని కన్యతీర్థం నందు గల శ్రీ ఈశ్వర స్వామి దేవాలయం, వివిన్ పల్లె మండలంలోని అనిమేల సంఘమేశ్వర స్వామి దేవస్థానం, ఖాజీపేట మండలంలోని పుల్లూరు గ్రామంలోని శ్రీ నాథగేశ్వర స్వామి దేవాలయం... మొదలయిన 13 శైవక్షేత్రాల్లో లక్షలాది సంఖ్యలో భక్తులు హజరవుతారని, వారందరికీ ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి శైవ క్షేత్రాల్లో ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో శానిటేషన్ పనులు సంబంధిత అధికారులతో సమన్వయమై పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సదరు దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎక్కడైతే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందో ఆ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాలను అధికంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉత్సవాలు జరిగే క్షేత్రాల్లో ఎక్కడా కూడా.. మద్యం అమ్మకాలు, సరఫరా జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సయిజ్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే అన్ని ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ కు, అందుబాటులో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా శైవక్షేత్రాలకు అధిక సంఖ్యలో భక్తులు రానున్న సందర్భంగా ప్రతి చోటా మహిళలకు ఇబ్బంది లేకుండా పారిశుధ్యం, తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని శైవక్షేత్రాల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. అనంతర జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... మహా శివరాత్రి పండుగ సందర్భంగా అన్ని శైవక్షేత్రాలలో పోలీసు బందోబస్తు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట అధిక పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని ప్రముఖ శైవక్షేత్రాల వద్ద ఎస్.డి.ఆర్.ఎఫ్. సిబ్బంది, రెస్క్యూ టీమ్, ఫైర్ ఇంజన్ వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ఏఎస్పి ప్రకాష్ బాబు, కడప నగర కమీషనర్ మనోజ్ రెడ్డి,కడప, జమ్మలమడుగు ఆర్డీఓలు జాన్ ఇర్విన్,సాయిశ్రీ, ఆయా దేవాలయాల ఈవోలు, చైర్మన్లు, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై శ్రీ రంగనాధుడు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందులలో వెలసిన శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు శ్రీదేవి, భూదేవి అమ్మవారితో కలిసి సినిమా వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ , శశిధర్ శర్మల ఆధ్వర్యంలో స్వామివారికి ఉభేదారులకు అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుర ప్రజలు ,ప్రముఖులు భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. సింహ వాహనంపై కొలువైన శ్రీ రంగనాథుడు పులివెందుల పురవీధులలో సాయంత్రం ఊరేగారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖర్ మృతికి సంతాపం తెలిపిన పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి



కాశి నాయన, మేజర్‌న్యూస్ : కాశి నాయన మండలం సావిశెట్టిపల్లి గ్రామానికి చెందిన పచ్చినిల శేఖర్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్లమెంటు ఉపాధ్యక్షుడు బంగారు గురువు రెడ్డి ఆయన పార్ధవా దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దని తాము అండగా ఉంటానని భరోసా ఇచ్చినాడు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు రాజారెడ్డి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైవియులో పలు విభాగాల తనిఖీ




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : వైవియులో పలు విభాగాలను కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రఘునాథ్ రెడ్డి , కలసచివులు పి. పద్మ పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ట్స్ బ్లాక్ లోని అన్ని విభాగాలను పరిశీలించారు. తరగతి గదిలో పాఠ్యాంశాల బోధన తీరును గమనించారు. ఇటీవలే నూతనంగా ఏడాది వ్యవధి గల పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులో చేరిన విద్యార్థుల తరగతులు, వసతులపై ఆరా తీశారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు ను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. వీరి వెంట ప్రజా సంబంధాల విభాగం సంచాలకులు డాక్టర్ పి సరిత పాల్గొన్నారు.

# బిసి రుణాల దరఖాస్తు గడువు పెంపు

**ఎంపీడీవో భాస్కర్ బాబు**



అట్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందిస్తున్న బిసి కార్పొరేషన్ రుణాలను అర్హులందరికీ అందజేయడానికి లబ్ధిదారుల నుండి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని వివిధ కార్పొరేషన్ల ద్వారా అందజేసే యూనిట్ లకు ప్రభుత్వం దరఖాస్తు గడువును ఫిబ్రవరి 12వ తేదీ నుండి 15వ తేది వరకు దరఖాస్తుల గడువును పెంచిందని అర్హులైన వారు స్వయం ఉపాధి కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని బుధవారం అట్లూరు మండల ఎంపీడీవో పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు

# చిరంజీవిపై అంబటి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాదాసు




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంరాష్ట్ర రాజకీయాల్లో జనసేన ఉన్నంతకాలం వైసీపీ అధికారంలోకి రాదని మాదాసు నరసింహ అన్నారు. ప్రజారాజ్యం రూపాంతరం చెంది జనసేన అయిందంటూ మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలపై వ్యంగ్యంగా మాట్లాడిన వైసీపీ నేత అంబటి రాంబాబుపై అయన బుధవారం పార్టీ కార్యాలయంలో నిప్పులు చెరిగారు. 175 కి 175 సీట్లు వస్తాయాంటూ బీరాలు పోయిన వైసీపీని 11 సీట్లతో అదః పాతాళానికి తొక్కటంలో కీలకపాత్ర వహించిన పవన్ కళ్యాణ్ పేరు వింటేనే వైసీపీ నేతలకు కడుపుమండి పోతుందన్నారు. అసందర్భంగా జనసేనపై ఎవరు మాట్లాడినా సహించేది లేదన్నారు. రాజకీయాల్లో అంబటి పెద్ద భఫూన్ అంటూ వ్యాఖ్యానించారు. ప్రజలిచ్చిన అధికారాన్ని గంట , అరగంట అంటూ ఎంజాయ్ చేసిన నీచాతి నీచ నాయకుడు అంటూ మండపడ్డారు. అవినీతితో అంట కాగటమే కాకుండా శవాలపై సైతం పేలాలు ఏరుకున్న ప్రజా కంటకుడు అంబటి అంటూ ద్వజమెత్తారు. ఊసరవెల్లి ముదిరి అంబటి అయిందంటూ ఏద్దేవా చేశారు. రాంబాబు చరిత్ర గురించి మాట్లాడాలి అంటే మాకే సిగ్గుగా ఉందన్నారు. మెగా ఫ్యామిలీపై విషం కక్కటం అంబటికి కొత్తేమీ కాదని, ఆనాడు రాజశేఖర్ మెప్పుకోసం ఈనాడు జగన్ ప్రాపకం కోసం అంబటి బానిసలా మారాడని విమర్శించారు. చిరంజీవి పేరు చెబితే పులకరించని తెలుగువాని హృదయం ఉండదన్నారు. వైసీపీ నేతల పేర్లు చెవిన పడితేనే ప్రజలు చీత్కరించుకుంటున్నారన్నారు. మెగాఫ్యామిలీ గురించి మాట్లాడేటప్పుడు నాలుకను అదుపులో పెట్టుకోవాలని లేనిపక్షంలో పరిమాణాలు తీవ్రంగా ఉంటాయ్ అని మదాసు నరసింహ హెచ్చరించారు.

# రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య



**చిట్వేలి మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వడం వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి నందీప్ తెలియజేశారు వ్యవసాయం రైతు మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం అన్నారు రైతు గుర్తింపు నమోదు ప్రక్రియలో రైతు రిజిస్ట్రీపోర్టల్లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్యా కేటాయించబడుతుంది అన్నారు ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు ఇతర వ్యవసాయ సేవలు పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది అన్నారు రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన రైతులను గుర్తించడంలో తోడ్పడడానికి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు పంటల బీమా నుండి వచ్చే ప్రయోజనాలు పొందడానికి వీలవుతుంది అన్నారు భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు అన్నదాత సుఖీభవ పంటల భీమా రాయతీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వడం సూక్ష్మ సేద్యం పై రాయితీ పంట రుణాలు పెట్టుబడి సాయం ప్రత్యక్షంగా పొందేందుకు వీలవుతుంది గ్రామంలో రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి కచ్చితంగా ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు మీరు వ్యవసాయ సిబ్బందిని కలిసేటప్పుడు భూమి పాసుబుక్కు ఆధార్ కార్డు ఆధార్ లింక్ అయిన ఫోను మీ దగ్గర ఉంచుకొని వెళ్లాలి అన్నారు వ్యవసాయ శాఖ సిబ్బంది మీ గ్రామానికి వచ్చినప్పుడు గానీ లేకపోతే మీరు సచివాలయానికి వీళ్లయినా సరే కార్యక్రమం లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు



# నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వాసవి క్లబ్,వనిత క్లబ్




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి బాలాలయంలో ప్రతి నెల మనము దాతల సహాయముతో జరుపుకు నేటటు వంటి అమృత కలశం దాతలుగా బైసాని మల్లికార్జున ఫ్యామిలీ ముందుకు వచ్చారు,వారికి మనందరి తరపున ధన్యవాదాలు తెలుపుకొంటు న్నాము. కానీ అని వార్య కారణాలవల్ల రాలేక వారి తరఫున బంధువులు అయినటువంటి మురహరి ప్రతాప్ టంగుటూరి దశరథ చేతులు మీదుగా కార్యక్రమము నిర్వహించబడినది,ఈ కార్యక్రమంకు హాజరై విజయవంతం చేసినటువంటివాసవిక్లబ్‌వనితక్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

# గెలుపే ధ్యేయంగా పనిచేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపు

## కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాపట్ల నియోజకవర్గ బూత్ ఇన్చార్జర్‌తో సమావేశమైన ఇన్చార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవ్గంలోని 235 బూత్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు.బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మతో కలసి సలహాలు సూచనలు మార్గనిర్దేశం ముక్కా రూపానంద రెడ్డి చేసారు.ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ , రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు హేమలత రాజశేఖర్‌తదితరులు బాపట్ల నియోజకవర్గంలోని అన్ని బూత్ ఇన్చార్జిలు ఎన్డీఏ కూటమి నాయకులుపాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మెరిసిన మదనపల్లి విద్యార్థి

## - 99.59 పర్సంటేజీతో సత్తాచాటిన ఎం.వేదహర్షిత్ రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మదన పల్లి విద్యార్థి మెరిశాడు.నీరుగట్టువారిపల్లిలోని బ్రిలియంట్ హైస్కూల్ పూర్వపు విద్యార్థి మొరుంపల్లి వేదహర్షిత్ రెడ్డి బుధవారం వెలువడిన ఫలితాలలో 99.59 పర్సంటేజీతో సత్తాచాటాడు.మొరుంపల్లె సహదేవరెడ్డి, రజినీల కుమారుడు 10వ తరగతి వరకు బ్రిలియంట్ హైస్కూల్ నందు చదివి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాడు. ప్రస్తుతం తిరుపతి నారాయణ విద్యాసంస్థల్లో ఒకటైన గరుడాద్రి భవన్ నందు ఇంటర్మీడియట్ చదువుతున్నాడు.మొదటి సంవత్సరంలో మంచి మార్కులు సాధించాడు. అదేస్ఫూర్తితో పట్టుదలతో చదివి జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ పర్సంటేజీ 99.59 సాధించడం తమ పాఠశాల గర్వకారణమని బ్రిలియంట్ హైస్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.వేదహర్షిత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించాలని వారు ఆకాంక్షించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రముఖులు సదరు విద్యార్థిపై ప్రశంసల వర్షం కురిపించారు.